ప్రజాశక్తి

బుధవారం 24 జనవరి 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా







(వార్తలు లోపలి పేజీల్లో)

కృష్ణాజిల్లా మొవ్వలో విధుల్లో చేరుతున్న అంగన్వాడీలు

తెరుచుకున్న అంగన్‌వాడీ కేంద్రాలు

పలుచోట్ల విజయోత్సవ సంబరాలు



(వార్తలు మెయిన్, టాబ్లాయిడ్ లోపలి పేజీల్లో)

అంతిమయాత్రలో ఎస్.జ్యోతి పాడె మోస్తున్న మహిళా నేతలు; అంతర్‌చిత్రంలో జ్యోతి భౌతికకాయం


మానవతావాది డాక్టర్ జ్యోతి

అభ్యర్థుల ఖరారులో

వైసిపి స్పీడు...

- ఎంపి, 3 అసెంబ్లీలకు ఇన్చార్జులు ఖరారు
- ఇంకా చర్చల్లోనే టిడిపి అధిష్టానం
- జాబితా కోసం శ్రేణులు ఎదురు చూపు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి





ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లాలో రోజురోజుకూ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఒకపక్క అధికార వైసిపి ఇప్పటికే కొన్ని నియోజకవర్గాలకు ఇన్చార్జులను ప్రకటించగా, మిగిలిన నియోజకవర్గాలకు కూడా త్వరలో ప్రకటిస్తారనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటి వరకు ప్రకటించిన నాలుగు జాబితాల్లో విజయవాడ ఎంపితోపాటు విజయవాడ పశ్చిమ, సెంట్రల్, తిరువూరు అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జులను ఆ పార్టీ ఖరారు చేసింది. ఇటీవలే టిడిపి నుండి వచ్చిన విజయవాడ సిట్టింగ్ ఎంపి కేశినేని నానివైపు వైసిపి మొగ్గుచూపింది. ఆయననే వైసిపి ఇన్చార్జిగా ప్రకటించింది. మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు స్థానాన్ని అధిష్టానం మార్పు చేసింది. ముస్లిం మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్, వైసిపి నేత షేక్ ఆసిఫ్‌కు విజయవాడ పశ్చిమ స్థానం కేటాయించగా, వెలంపల్లికి విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ బాధ్యతలు అప్పగించింది. అలాగే ఇటీవలే టిడిపి నుండి వచ్చిన నల్లగట్ల స్వామిదాస్‌కు వైసిపి అధిష్టానం తిరువూరు నియోజకవర్గ బాధ్యతలు అప్పగించింది. ఇక మిగిలిన మైలవరం, జగ్గయ్యపేట, నందిగామ, విజయవాడ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇన్చార్జులను ఖరారు చేయాల్సి ఉంది. త్వరలో విడుదల చేయనున్న ఐదో జాబితాలో వీరి భవితవ్యం తేలనుంది.

టిడిపి శ్రేణులు ఎదురు చూపులు

మరోవైపు ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ తమ అభ్యర్థులను ఇంత వరకు ఖరారు చేయలేదు. ఆ పార్టీ ఇప్పుడిప్పుడే దీనిపై కసరత్తు ముమ్మరం చేసినట్లు తెలిసింది. దీంతో సీట్లు ఎవరిని వరిస్తాయోనని ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది. విజయవాడ ఎంపి అభ్యర్థిగా కేశినేని నాని సోదరుడు కేశినేని చిన్నికి ఇవ్వొచ్చనే ప్రచారం జోరుగా సాగుతోంది. అయితే సోదరులు ప్రత్యర్థులుగా ఉండటం వల్ల గెలుపోటములు ఎలా ఉంటాయనే దానిపై సమాలోచనలు చేస్తున్నట్లు తెలిసింది. విజయవాడ ఎంపి అభ్యర్థిగా విజయవాడ తూర్పు ఎంఎల్‌ఎ గద్దె రామ్మోహనరావు పేరును కూడా పరిశీస్తున్నట్లు సమాచారం. గతంలో ఆయన ఎంపిగా పోటీ చేసి గెలుపొందారు. 1999 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పి.ఉపేంద్రపై సుమారు 87వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. దీనికితోడు పార్టీలో ఎలాంటి గ్రూపులు లేకుండా అందరినీ కలుపుకొని పోయే నేతగా పేరుంది. ఈనేపథ్యంలో గద్దె అయితే ఎంపిగా గెలుపు సులువు అవుతుందని భావిస్తున్నట్లు తెలిసింది. మరోవైపు పార్టీ అధికారికంగా ప్రకటించకపోయినా మాజీ ఎంఎల్‌ఎ బోండా ఉమామహేశ్వరరావు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. అయితే ఈ స్థానం నుంచి వంగవీటి రాధాకృష్ణను బరిలోకి దింపే అవకాశం కూడా ఉందని పార్టీలో చర్చ సాగుతోంది. రాధా కూడా విజయవాడ సెంట్రల్ సీటు కోసం పట్టుబడుతున్నట్లు వినికిడి. ఒక వేళ రాధాకు సెంట్రల్ సీటు కేటాయిస్తే బోండా ఉమాను ఎక్కడికి పంపుతారనేది చర్చగా మారింది. విజయవాడ పశ్చిమ సీటు ఎవరికి కేటాయిస్తారనే దానిపైనా ఆసక్తి నెలకొంది. వైసిపి ముస్లిం సామాజిక వర్గానికి కేటాయించగా, టిడిపి కూడా ముస్లిం నేతకే కేటాయిస్తారనే ప్రచారం ఉంది. 2019లో పోటీ చేసి ఓడిపోయిన షాబానా ఖాతూన్‌కే దక్కొచ్చని అంటున్నారు. అయితే ఇక్కడ పొత్తులో భాగంగా పశ్చిమ సీటును జనసేన ఆశిస్తోంది. ఆ పార్టీ తరపున పోతిన వెంకట మహేష్ ఎప్పటి నుంచో పోటీ చేసే యోచనలో ఉన్నారు. ఇక మైలవరం నుంచి గత ఎన్నికల్లో టిడిపి నుంచి పోటీ చేసి ఓడిపోయిన దేవినేని ఉమాకు ఈసారి స్థాన బదిలీ జరగొచ్చని తెలుస్తోంది. గన్నవరంనకుగానీ, కైకలూరుకు కానీ పంపొచ్చని పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. తిరువూరు స్థానం సిట్టింగ్ వైసిపి ఎంఎల్‌ఎ కొక్కిలిగడ్డ రక్షణ నిధికి కేటాయించే అవకాశం ఉంది. మాజీ ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్యకే ఈసారి కూడా నందిగామ స్థానం ఖరారు కావచ్చని అంటున్నారు. జగ్గయ్యపేట సీటు మాజీ ఎంఎల్‌ఎ శ్రీరామ్ తాతయ్యకే దక్కే చాన్స్ ఉందని అంటున్నారు. అయితే పార్టీ పెద్దలు అభ్యర్థుల జాబితాను ఖరారు చేయకపోవడంతో టిడిపి శ్రేణుల్లో కూడా ఒకింత ఆందోళనలు నెలకొన్నాయి.





విజయవాడ, మచిలీపట్నంలలో లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కలెక్టర్లు ఎస్.డిల్లీరావు, పి.రాజాబాబు తదితరులు

వైఎస్‌ఆర్ ఆసరా జమ

కృష్ణాజిల్లాలో రూ.295.02 కోట్లు పంపిణీ

ఎన్‌టిఆర్‌జిల్లాలో రూ.279 కోట్ల లబ్ధి

ప్రజాశక్తి-విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం విప్లవాత్మక పథకాలు అమలుచేస్తోందని, ఈ క్రమంలోనే వైఎస్‌ఆర్ ఆసరా పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక సహాయం అందిస్తోందని ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కలెక్టర్ ఎస్.డిల్లీరావు, పి.రాజాబాబు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా, ఉరవకొండలో వైఎస్‌ఆర్ ఆసరా నాలుగో విడత ఆర్థిక సాయాన్ని పొదుపు సంఘాల మహిళల ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని విజయవాడ కలెక్టరేట్, మచిలీపట్నం కలెక్టరేట్ల నుండి అధికారులు, ప్రజాప్రతినిధులు వీక్షించారు. ఈ సందర్భంగా విజయవాడలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ వైఎస్‌ఆర్ ఆసరా పథకం నాలుగో విడత ద్వారా జిల్లాకు సంబంధించి 32,431 స్వయం సహాయక సంఘాలకు చెందిన 3,22,820 మంది సభ్యులకు రూ. 278.92 కోట్ల మేర లబ్ధి చేకూరుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు అవుతు శ్రీశైలజారెడ్డి, బెల్లం దుర్గ, కాపు కార్పొరేషన్ చైర్‌పర్సన్ అడపా శేషగిరి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ టి.జమల పూర్ణమ్మ, పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ టి.చంద్రశేఖర్, లిడ్‌క్యాప్ డైరెక్టర్ ఝాన్సీరాణి, ఎల్‌డీఎం కె.ప్రియాంక తదితరులు పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు మెగా చెక్ అందించారు. మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో కృష్ణాజిల్లాలో 31,336 స్వయం సహాయక సంఘాలలో 3,07,510 మంది పొదుపు సంఘాల సభ్యులకు నాలుగో విడత రూ.295.02 కోట్ల నగదును జమ చేశారు. మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ పి.రాజాబాబు, మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ మాడపాటి విజయలక్ష్మి, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.ఎస్.వి.ప్రసాద్ పాల్గొన్నారు.

తనిఖీల్లో బిల్లుల్లేని బంగారం స్వాధీనం

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని భీమవరం గట్టులోని జాతీయ టోల్‌ప్లాజా వద్ద బిల్లులు లేని నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాహనాలు తనిఖీలు చేస్తున్న సమయంలో హైదరాబాద్‌కు చెందిన సుజయ్ కులియా అనే వ్యక్తి ఎటువంటి బిల్లులు, రసీదులు లేకుండా 479 గ్రాముల బరువుగల 67 జతల బంగారు చెవి రింగులు కలిగి ఉన్నాడు. ఆయనను విచారించగా, విజయవాడలోని షాపుల్లో విక్రయం నిమిత్తం వాటిని తీసుకు వచ్చి మళ్లీ తిరిగి హైదరాబాదుకు తీసుకెళుతున్నట్లు చెప్పాడు. దీంతో అనుమానంతో వాటిని మధ్యవర్తుల సమక్షాన వత్సవాయి పోలీసుస్టేషన్లో అప్పగించారు. అనంతరం సెక్షన్ 102 సిఆర్‌పిసి ప్రకారం కేసు నమోదు చేసి జగ్గయ్యపేట కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కేసు విచారణ జరుగుతోంది.

హోటల్‌లో విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి కరీముల్లా షెరీఫ్ ఆదేశాల మేరకు మంగళవారం విజిలెన్స్ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి భవానీపురంలోని శ్రీ ఆంజనేయ రెస్టారంట్, మండీస్ రెస్టారెంట్‌లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సదరు హెూటల్‌లో అనుసరిస్తున్న ఆహార భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. నిబంధనలను ఉల్లంఘించినందున నమూనాలు సేకరించి స్టేట్ ఫుడ్ ల్యాబ్, హైదరాబాద్‌కు విశ్లేషణ నిమితం పంపారు. తగిన చర్యల నిమిత్తం పరిపాలన అధికారి, జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.





సిసి రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వసంత

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - మైలవరం : మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. కీర్తి రాయిని గూడెంలో లక్షలతో సచివాలయం, కనిమేర్ల తండాలో రూ.50 లక్షలు ఎస్టిసి నిధులతో నిర్మించిన సిసి రహదారి, మైలవరంలో గడపగడపకు మన ప్రభుత్వ నిధులు 20 లక్షలు, డిస్టిక్ మైనింగ్ ఫండ్స్ నిధులు లక్షలతో నిర్మించిన సిసి రహదారిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లక్ష్మీ ప్రసన్న రాణి, ఎఎంసి చైర్మన్ అప్పుడి సత్యనారాయణ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాల సర్పంచులు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్ జయంతి

ప్రజాశక్తి - మైలవరం : నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని స్థానిక ఎల్‌బిఆర్ సిఇ కళాశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అప్పారావు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం రావాలంటే సాయుధ పోరాటం కూడా చేయాలని సుభాష్ చంద్రబోస్ అన్నారన్నారు. భారతీయులను సైనికులుగా తీర్చిదిద్దిన స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ బి.శివ హరి ప్రసాద్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **తిరువూరు :** కాంగ్రెస్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తిరువూరులోని రాజీవ్ భవన్‌లో, బోసుబొమ్మ సెంటర్లోని నేతాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బొడ్డు ప్రకాశరావు, నాయకులు ఉప్పలపాటి లక్ష్మిదాస్, తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

జగ్గయ్యపేట: మండలంలోని గండ్రాయి గ్రామానికి చెందిన మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పోతనబోయిన నాగమణి, పోతనబోయిన వీరన్న, పోతన బోయిన జానకి రామయ్య, వేన్నబోయిన శ్రీనివాసరావు, లింగన బోయిన వెంకన్న, సుంకర గోపి, ఎస్.కె ఉద్దండు, పోతన బోయిన నాగేశ్వరరావు, పోతనబోయిన జ్వాల నరసింహ అధికార వైసిపిని వీడి టిడిపిలోకి, రాష్ట్ర తెలుగు రైతు సంఘం అధికార ప్రతినిధి కొఠారు సత్యనారాయణ ప్రసాద్ నేతత్వంలో జాతీయ కోశాధికారి మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ సమక్షంలో చేరారు. మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామకు చెందిన న్యాయవాది కామసాని ఉదయ్ కుమార్ మంగళవారం తంగిరాల సౌమ్య సమక్షంలో టిడిపిలో చేరారు. టిడిపి నాయకులు మనబోతుల శ్రీరామ, వీరంకి వీరాస్వామి, పాల్గొన్నారు.

నెలాఖరులోగా సెంట్రల్ లైటింగ్ పూర్తి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని జగ్గయ్యపేట పట్టణం నుండి చిలకల్లు వరకు సుమారు రూ.14కోట్లతో నిర్మించిన మెయిన్ రోడ్డులో సెంట్రల్ లైటింగ్ ఈ నెలాఖరులోగా ప్రజలకు అందజేయడానికి మన ప్రియతమ నాయకులు సామినేని ఉదయభాను కషి చేస్తున్నారని, మరో వారం రోజుల్లో సెంట్రల్ లైటింగ్ కోటి రూపాయల ఖర్చుతో పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామని రాఘవేంద్ర తెలిపారు. బైపాస్ రోడ్డు దగ్గరలో వైఎస్ఆర్ విగ్రహ ప్రాంతంలో ఒక మినీ ఫౌంటెన్ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వట్టెం మనోహర్, గింజుపల్లి వెంకట్రావు, వైసిపి నాయకులు కాశి కిషోర్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక చేయూతనిచ్చేందుకే ఆసరా

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: అక్క చెల్లెమ్మలకు ఆర్థికంగా చేయూతనిచ్చి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకే వైఎస్ఆర్ చేయూత ఆసరా, 0 వడ్డీ, కాపు నేస్తం, అమ్మఒడి తదితర సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. మండలంలోని చిల్లకల్లు ఎండిఒ కార్యాలయంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగో విడతగా 36 కోట్ల 45 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన నమూనా చెక్కును ఉదయభాను డ్వాక్రా మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ గత చంద్రబాబు పాలనలో పొదుపు సంఘాలలోని అక్కాచెల్లెమ్మలకు రుణాలు మాఫీ చేస్తానంటూ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి చెయ్యకపోగా 0 వడ్డీ పథకం రద్దు చేయడంతో మహిళలు ఆర్థికంగా చిదిగిపోయి అప్పుల పాలయ్యారన్నారు. కానీ నేడు జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన మాటకు కట్టుబడి వైఎస్ఆర్ ఆసరా నాలుగో విడత కింద రాష్ట్రవ్యాప్తంగా 6,394.83కోట్ల సహాయాన్ని అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఒ మేక రమేష్ బాబు, మండల సమైక్య అధ్యక్షురాలు ధారావతు శ్యామల, వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.



ఆసరా చెక్కును అందజేస్తున్న సామినేని ఉదయభాను

సమస్యల పరిష్కారానికి కృషి : ఎంఎల్ఎ మొండితోక



సూచనలిస్తున్న ఎంఎల్ఎ మొండితోక జగన్మోహన్‌రావు

ప్రజాశక్తి - నందిగామ : లింగాలపాడులో సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్‌మోహన్‌రావు పేర్కొన్నారు. మంగళవారం ఈ గ్రామంలో 'గడపగడపకు- మన ప్రభుత్వం' పూర్తవడంతో ఆయా గ్రామాల స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో ఎంఎల్ఎ సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గుర్తించిన సమస్యలను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసేందుకు సచివాలయానికి రూ.20 లక్షలు చొప్పున ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ప్రజలు అడిగిన రోడ్లు, డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణానికి అవసరమైన అంచనా ప్రణాళికలను.. త్వరితగతిన రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఎంఎల్ఎ ఆదేశించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సామాజిక, వ్యక్తిగత సమస్యలను సైతం తెలుసుకొని, వాటిని పరిష్కరించేందుకు కషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల సమస్యలపై సమీక్ష

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలో పలు ప్రాంతాలలో దీర్ఘకాలికంగా ఉన్న గృహాలు పట్టాలు, భూ సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ఆదేశించారు. దీనికి సంబంధించి జగ్గయ్యపేట పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో నందిగామ ఆర్డీవో సాయిబాబు అధ్యక్షతన పలువురి అధికారులతో రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ చిరు నగర్, సత్యనారాయణపురం, దుర్గాపురం, విలియంపేట, వైవై కాలనీ, ఎన్జీవో కాలనీ తదితర ప్రాంతాలలో ఎన్నో సంవత్సరాల నుండి నివాసం ఉంటు గృహాలకు పట్టాలు లేకుండా ఇబ్బందులు పడుతున్నారని, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న వివిధ భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించి నెలలోపు అర్హులైన వారందరికీ పట్టాలను అందించాలని భూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



రోడ్లపై ప్రయాణీకులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - నందిగామ : జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో ప్రయాణీకులు అప్రమత్తంగా ఉండాలని నందిగామ ఆర్‌టిఒ ఎం.పద్మావతి పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా మంగళవారం నందిగామ పరిధిలో ఉన్న నేషనల్ హైవే, స్టేట్ హైవే పైన రోడ్డు సేఫ్టీ కమిటీ వారు గుర్తించిన బ్లాక్ స్పాట్లను ఆర్‌టిఒ పద్మావతి పరిశీలించారు. బ్లాక్ స్పాట్ నివారణకు తీసుకొనవలసిన చర్యలు, జాగ్రత్తలపైన పోలీస్, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి వారితో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారి ఎంవిఎన్ రాజు, పోలీస్ అధికారులు, నేషనల్ హైవే, స్టేట్ హైవే సిబ్బంది పాల్గొన్నారు.



ప్రమాదకర ప్రాంతాలను పరిశీలిస్తున్న ఆర్‌టిఒ పద్మావతి, పోలీసులు

స్విమ్మింగ్ పూల్ ట్రయల్ రన్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని స్థానిక ఇండోర్ స్టేడియం పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ పూల్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా టెక్నికల్ సమస్యలతో ఏర్పాటు చేయడం వల్ల అర్ధాంతరంగా ఆగిపోవడం జరిగిన సంగతి తెలిసిందే. టెక్నికల్ సమస్యలు తెలుసుకొని పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడం కోసం ఇంజినీర్ల సహాయం తీసుకుని, సామినేని ఉదయభాను సహకారంతో పూర్తిస్థాయిలో కొత్త హంగులతో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంగళవారం ట్రయల్ రన్‌లో తానే స్వయంగా పాల్గొన్నట్లు అద్భుతమైన అనుభూతిని పొందినట్లు, మంచినీరు అందుబాటులో ఉండడమే కాకుండా పరిశుభ్రంగా ఉన్నాయని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర సంతోషం వ్యక్తం చేశారు. ప్రముఖ కోచ్ పాండురంగారావు ద్వారా ఉచిత కోచింగ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ రావు, కౌన్సిలర్లు గింజపల్లి వెంకట్రావు, కొలగాని రాము, వైసిపి నాయకులు కాశి కిషోర్, దువ్వల రామకష్ణ, తన్నీరు నాగేంద్ర, మునిసిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బిసి కమిషన్ సభ్యులుగా డాక్టర్ మారేష్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాష్ట్ర బీసీ కమీషన్ సభ్యులుగా డాక్టర్ ఎన్. మారేష్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల పలువురు బిసి నాయకులు ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు.



ఈసందర్భంగా మారేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బీసీ కమీషన్ సభ్యులుగా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. బీసీ కమీషన్ ఆశయాలకు అనుగుణంగా బీసీల రిజర్వేషన్లు పరిరక్షణ కోసం బీసీల హక్కుల కోసం, బీసీలకు విద్యా ఉద్యోగాల్లో లభిస్తున్న రిజర్వేషన్ల కోసం కమీషన్ పరిధిలో విధులు నిర్వహిస్తానని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణనలో 139 బీసీ కులాలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. బీసీలకు రక్షణ కవచంగా ఆంధ్రప్రదేశ్ బీసీ కమీషన్ పనిచేస్తుందని అన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కబేళా విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో 11- కె.వి.సితార విద్యుత్ లైన్ మరమ్మతులలో భాగంగా ఈ నెల 24వ తేదీ బుధవారం ఉదయం 8:00 గంటల నుండి 10:00 గంటల వరకు కబేళా సెంటర్, రోటరీ నగర్, బ్రహ్మయ్య కాలనీ, మిల్క్ కాలనీ, మిథిలా నగర్, సితార సెంటర్ తదితర ప్రదేశాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని విజయవాడ టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.వి.సుధాకర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున వినియోగ దారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

పోలింగ్ స్టేషన్ల పరిశీలన

ప్రజాశక్తి - గంపలగూడెం : జరగనున్న సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకొని ఆయా గ్రామాల్లో పోలింగ్ స్టేషన్లను పరిశీలించే పనులు రెవెన్యూ అధికారులు నిమగ్నమయ్యారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు ఎంతవరకు పూర్తయ్యాయి అని తెలుసు కున్నారు. తిరువూరు ఆర్‌డిఒ కొత్త మాధవి మంగళవారం గంపలగూడెం మండలం పరిశీలించారు. అనంతరం చేపట్టవలసిన చర్యలపై తహశీల్దార్‌ను ఆదేశించారు.

పేటలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

జగ్గయ్యపేట: పట్టణంలో 27, 29 వార్డులు బాయ్స్ హైస్కూల్ వద్ద నుండి సత్యనారాయణ పురంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలతో కలిసి టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజక వర్గం టిడిపి ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ పాల్గొని ఇంటింటికి తిరుగుతూ మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ

ప్రజాశక్తి - వత్సవాయి : ఉజ్వల యోజన పథకం ద్వారా 29 మంది లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ కనెక్షన్లను మంగళవారం కంభంపాడులో అందజేశారు. గ్రామ సర్పంచి బేతపూడి పున్నమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి మాధవి, ప్రభుత్వ వైద్యులు డాక్టరు అషీరా బేగం, గహ నిర్మాణశాఖ ఐసిడిఎస్ అధికారులు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు, ఉపాధి హామీ పథకం, వెలుగు శాఖ అధికారులు పాల్గొని వారి వారి నివేదికలు అందజేశారు.

తాగునీటి సమస్య రాకుండా చూడాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలో రాబోయే వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. జిల్లాలో నిర్వహిస్తున్న కుల గణన సర్వే వేగవంతం చేయాలన్నారు.జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టర్ బంగ్లా నుండి మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తాగునీటి సరఫరా, కుల గణన, ఆడుదాం ఆంధ్ర, ధాన్యం సేకరణ తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లాలో తీర మండలాల గ్రామాల్లో తాగునీటి సమస్య ఏర్పడకుండా చూడాలన్నారు. ఫిల్టర్ బెడ్స్ మరమ్మతులు చేయించడం, తాగునీటి చెరువుల సామర్థ్యాన్ని బట్టి కాలువల ద్వారా నీటిని నింపడం వంటి చర్యలు సక్రమంగా నిర్వహించాలన్నారు. తాగునీటి సమస్య ల పరిష్కారానికి జిల్లాలో మొబైల్ యాప్ తయారు చేసినట్లు కలెక్టర్ తెలిపారు క్షేత్రస్థాయి అధికారులు సిబ్బంది దీనిని రెండు రోజుల్లోగా డౌన్లోడ్ చేసుకుని ఆపరేట్ చేయాలన్నారు. తాగునీటి సమస్య ఎక్కడ ఏర్పడినా వెంటనే యాప్ లో నమోదు చేసి, పరిష్కార చర్యలు తీసుకోవడానికి దోహదం చేస్తుందన్నారు. తాగునీటి సరఫరా సమయంలో మోటార్లు వినియోగించడం వంటి సమస్యల వల్ల తాగునీటి సమస్య ఏర్పడకుండా పవర్ ఆఫ్ చేసి సరఫరా చేయాలని అన్నారు. జిల్లాలో నిర్వహిస్తున్న కుల గణన సర్వే వేగంగా నిర్వహించాలని, గడువులోగా పూర్తి చేయాలన్నారు. అలాగే జర్నలిస్టుల హౌస్ సైట్స్ వెరిఫికేషన్ పెండింగ్ పూర్తిచేయాలని ఆర్డీవోలకు సూచించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు అంశంపై జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో 3.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. నిన్న ఒక్క రోజునే 4వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. బిపిటి ధాన్యం మంచి రేటు ఉన్నప్పుడు రైతులు బయట విక్రయించుకుంటారని, అలాంటి సందర్భాల్లో డబుల్ ప్రొక్యూర్మెంట్ చేయకుండా నివారించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్లో డిఆర్వో పెద్ది రోజా, వివిధ శాఖల జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదాల అవగాహనా పోస్టర్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్ రాజాబాబు

రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి

రహదారి భద్రత నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని, ఈ ఏడాది రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు రవాణా శాఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ బంగ్లా నుంచి జాతీయ రహదారి భద్రతకు సంబంధించి అవగాహన కల్పించే పోస్టర్ కరపత్రం పుస్తకం కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ, రహదారి భద్రత కోసం అధికారులు మరింతగా కృషి చేయాలని, ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. 2023 సంవత్సరంలో మొత్తం 866 కేసులలో వివిధ వాహనాల ద్వారా రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి సంఖ్య 306 మంది ఉంటే అందులో ద్విచక్ర వాహనాలను నడుపుతూ 110 మరణించడం ఎంతో బాధాకరమన్నారు. అలాగే వివిధ ప్రమాదాల్లో మొత్తం 896 మంది గాయపడడం గమనార్హమన్నారు డ్రైవర్లకు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించాలన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ఎమర్జెన్సీ కేర్, ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్ విభాగాల కోఆర్డినేషన్ తో పాటు పోలీసు శాఖ, రోడ్డు భవనాల శాఖ జాతీయ రహదారుల శాఖ, వైద్యారోగ్య శాఖల భాగస్వామ్యంతో ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ కమిషనర్ ఎం. పురేంద్ర, ఆర్టీవో విజయసారథి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సిద్ధిక్, సోనీ ప్రియ సత్యనారాయణ, ఏవో కవిత తదితరులు పాల్గొన్నారు.



సచివాలయం, పిహెచ్‌సి భవనాలు ప్రారంభం

ప్రజాశక్తి-పెదపారుపూడి: కార్పొరేట్ హాస్పటల్ కంటే ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి దక్కుతుందని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన పెదపారుపూడి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సచివాలయం భవనాలను వారు ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల అభివద్ధి కోసం ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా అభివద్ధి జరగటంతో పాటు పేదలకు అనేక రకాల సంక్షేమ పథకాలు ఆందాయన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ సిఎం జగన్ విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ పి పద్మావతి, ఎంపీడీవో టి సీతామహాలక్ష్మి, గ్రామ సర్పంచ్ చప్పిడి సమీరా, వైస్ ఎంపీపీ పొనుగుమాటి రజిని, తాసిల్దార్ వి నాగభూషణం, మండల అధ్యక్షులు సోమేశ్వరం, సర్పంచులు నాగ దేశసుబ్రహ్మణ్యం, పాతూరి రమేష్, పునుకొల్లు శివరామకృష్ణ ప్రసాద్, జాజుల చిన్నారి పాల్గొన్నారు



రూ.10 వేలు విరాళం

ప్రజాశక్తి-చల్లపల్లి

స్థానిక ఆర్యవైశ్య ప్రముఖులు బెజవాడ దానయ్య జయలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం కుమారుడు బెజవాడ ప్రసాద్, నాగలక్ష్మి దంపతులు స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం కోసం రూ.10 వేలు విరాళాన్ని స్వచ్ఛ చర్లపల్లి కన్వీనర్ డాక్టర్ డిఆర్కె ప్రసాద్‌కు మంగళవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి గ్రామ ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నాని), పసుపులేటి రోశయ్య, స్టూడియో రాజ్, మెడికల్ షాప్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

నేడు కొండాలమ్మ గుడి హుండీల లెక్కింపు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండాలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఈ నెల 24వ తేదీ న హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. యాత్రికులు అమ్మవారికి సమర్పించిన కానుకల హుండీలను దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారుల మరియు పాలకమండలి సమక్షంలో ఉదయం ఎనిమిది గంటలకు హుండీలను తెరచి లెక్కింపు జరుగుతుందని తెలిపారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 14వ డివిజన్‌లో ముస్లిం కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం, నిత్యావసర సరుకులు మంగళవారం బండి రామకష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్, డివిజన్ ఇంచార్జ్ మంత్రి పృధ్వీ, రాష్ట్ర మత్స్యకార సంఘం నాయకులు మోక రవి పాల్గొన్నారు.

నియోజకవర్గ స్థాయి క్రీడలకు అంతా సిద్ధం

ప్రజాశక్తి-గన్నవరం: ఆడుదాం అంధ్రా నియోజకవర్గ స్థాయి పోటీలను 24 నుండి 29 వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు గన్నవరం నియోజక వర్గ క్రీడా సమన్వకర్త ధనియాల నాగరాజు మంగళవారం పత్రికలకు తెలిపారు. నియోజక వర్గం లోని గన్నవరం, ఉంగుటూరు, బాపుల పాడు, విజయవాడ రూరల్ మండలాలనుండి కబడ్డీ ఖో ఖో, వాలీబాల్, షటిల్ బాడ్మింటన్, క్రికెట్ క్రీడాంశాలకు సంబంధించి పురుషులు మరియు మహిళా జట్లు హాజవుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గ స్థాయి లో గెలుపొందిన విజేతలకు ప్రథమ స్థానం 35వేలు ట్రోఫీ మరియు ప్రశంసా పత్రము, ద్వితీయ స్థానం 15 వేలు ట్రోఫీ ప్రశంసా పత్రము తతీయ స్థానం 5వేలు ట్రోఫీ ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. నియోజక వర్గ స్థాయిలో గెలుపొందిన జట్లు ఈ నెల 31నుండి ఫిబ్రవరి 5 వరకు కబడ్డీ, షటిల్ బాడ్మింటన్ మచిలీపట్నం, ఖో ఖో, క్రికెట్ గుడివాడ, వాలీబాల్ గుడ్లవల్లేరు లో జరుగబోయే జిల్లా స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని వివరించారు. గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ సారథ్యంలో ఎంపిపి అనగాని రవి, ఎండిఒ సత్యకుమార్ పర్యవేక్షణలో ఈ నెల 24 నుండి 29 వరకు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్ కెవిఆర్ ఇండోర్ స్టేడియంలో బాడ్మింటన్ పోటీలు జరుగుతాయని, రోజుకు 150 మంది క్రీడాకారులు పాల్గొంటారని నాగరాజు తెలిపారు.

27న రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కోడూరు: లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ సంస్థ గత పది సంవత్సరాలుగా దివిసీమలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నమని లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ సంస్థ అధినేత పూతబోయిన అయ్యప్ప స్వామి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ హాస్పటల్ బ్లడ్ బ్యాంక్, మచిలీపట్నం వారి సహకారంతో 10వ మెగా రక్తదాన శిబిరాన్ని కోడూరులోని మసీదు దగ్గర శ్రీ వెంకట రామకష్ణా థియేటర్ ప్రాంగణంలో ఈ నెల 27వ తేదీ శనివారం ఉదయం పది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని కోడూరు మండలం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని రక్తదానం అందించి కనీసం కొందరికైనా జీవితాన్ని అందించడానికి సిద్ధంగా ఉండాలని పూతబోయిన అయ్యప్ప స్వామి కోరారు. ఈ కార్యక్రమంలో లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు మాచర్ల నారాయణ, బడే నాని, బండే జయ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-గుడివాడ : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో నియోజవర్గ ఇన్‌చార్జి వెనిగండ్ల రాము అధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్, పట్టణా, రూరల్ మండలాల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీలతో కలిసి పుట్టినరోజు కేక్‌ను వెనిగండ్ల కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కోసం మూడు వేల కిలోమీటర్లు యువగళం పాదయాత్ర నిర్వహించిన లోకేష్ సత్తా ఏంటో ప్రపంచానికి తెలిసిందన్నారు. **అవనిగడ్డ:** నారా లోకేష్ జన్మదిన వేడుకలు అవనిగడ్డ టిడిపి కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రాం, జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, బండే కనకదుర్గ, మోర్ల జయలక్ష్మి, మాచవరపు ఆదినారాయణ, బచ్చు రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు. **హనుమాన్ జంక్షన్:** రక్తదానం అంటే మరొకరికి ప్రాణం పోయడమేనని కోడూరుపాడు టీడీపీ అధ్యక్షుడు కొండపల్లి వెంకన్న అన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవ సందర్భంగా మంగళవారం అమరావతిలో టీడీపీ లీగల్సెల్, ఎన్టీఆర్ ట్రస్ట్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన రక్తదాన 'శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు.ఈ సర్వార్థంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఎటువంటి ఇబ్బందులు ఉండవని, మరింత మంది ముందుకు రావాలని ప్రతీరోజు రక్తం అవసరం ఉండి ఎంతోమంది ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు మండల టీఎన్టీయుసీ అధ్యక్షుడు గండి అచ్చయ్య, టీడీపీ నాయకులు అర్నేపల్లి సూరిబాబు, గరికపాటి వెంకన్న, గండి రాంబాబు, శ్రీనివాసరావు, ఇరదల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జంక్షన్‌లో రక్తదాన శిబిరం





అవనిగడ్డలో కేక్ కట్ చేస్తున్న బుద్ధప్రసాద్

పూర్తిస్థాయిలో తాగునీరందించాలి : రాము

ప్రజాశక్తి-పెడన: రానున్న వేసవిని దష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో తాగునీరు అందించాలని వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఉప్పాల రాము అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఉప్పల కలవగుంట గ్రామంలోని మంచినీటి చెరువు, ఫిల్టర్ బెడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి కోసం ప్రజలు ఇక్కట్లు గురికాకూడదని ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



కెయు పూర్వ విద్యార్థుల సమావేశానికి సన్నాహాలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: కృష్ణా విశ్వవిద్యాలయంలో పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణీ పేర్కొన్నారు. మంగళవారం విశ్వవిద్యాలయ సెనేట్ హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయం స్థాపించి 15 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా తొలిసారి పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. విశ్వవిద్యాలయ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ, ఇంజినీరింగ్ కళాశాల నుండి 3,500 మంది విద్యార్థులు, 200 మంది పరిశోధన విద్యార్థులు పట్టాలు సాధించి ఉన్నత స్థానాలలో వున్నారని వివరించారు.పూర్వ విద్యార్థుల సమావేశం విజయవంతం చేయడానికి సమావేశంలో పాల్గొన్న ఆంధ్ర విశ్వవిద్యాలయ మేనేజ్మెంట్ విభాగం ఆచార్యులు బి.మోహన వెంకటరావు పలు సూచనలు, సలహాలు అందించారు. పూర్వ విద్యార్థుల సమన్వయ విభాగ అధికారిణి డా.శ్రావణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రిజిస్ట్రార్ డా పి వీరబ్రహ్మాచారి పాల్గొన్నారు.

ఏడో వార్డులో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-గుడివాడ: టిడిపి ఇన్‌ఛార్జి వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో మంగళవారం 7వ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని జనసేన పార్టీల నేతలతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, పట్టణా, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, నాయకులు తేనెల ఏడుకొండలు, పెద్ది రమణ, ఓలేటి రమేష్ పాల్గొన్నారు.





శంకుస్థాపన చేసిన సామినేని ఉదయభాను

శ్మశాన వాటిక పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని 25వ వార్డు క్రిస్టియన్ పేట సమీపంలో ఉన్న ఎస్‌సి శ్మశాన వాటిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాల శ్మశాన వాటికల అభివృద్ధికి కషి చేస్తున్నామని ఇటీవలే కొన్ని సామాజిక వర్గాల వారికి శ్మశాన వాటిక అభివృద్ధి, స్థలాలు కేటాయించామని అన్నారు. ఎస్‌సి శ్మశాన వాటికకు రూ.25 లక్షలు కేటాయించి 200 మీటర్ల పొడవుతో చుట్టూ ప్రహరీ, స్థలాన్ని చదును చేయడం, గేటు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. 15 రోజుల్లో ఈ పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వార్డ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గండేపల్లిలో 'గడపగడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం గండేపల్లి గ్రామంలో మంగూ నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు గడిపి గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం అన్నారు. అందులో భాగంగానే సంక్షేమ పథకాలు తూచ తప్పకుండా అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొక్కా రవి, ఉప సర్పంచ్ బెల్లంకొండ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇటీవల పేరకలపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తయిన సందర్భంగా సోమవారం గ్రామ సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. గ్రామ సచివాలయం పరిధిలో గల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అంగన్వాడీ కార్యకర్తలు

అంగన్వాడీలకు అభినందన సభ

ప్రజాశక్తి - తిరువూరు : డిమాండ్ల సాధన కోసం 42 రోజుల పాటు నిరవధికంగా కొనసాగించిన తమ ఉద్యమానికి సహకరించిన సిఐటియు, ప్రజా సంఘాల నాయకులకు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారికి, సూపర్వైజర్లకు, పోలీసులకు, మీడియాకు అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు అభినందనలు తెలిపారు. మంగళవారం రాత్రి తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అభినందన సభ నిర్వహించారు. యూనియన్ నాయకులతో ప్రభుత్వం చర్చలు జరిపి సమ్మె విరమించిన సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో ఎన్ని ఆటంకాలు, ఇబ్బందులు, ఎదురైనప్పటికీ సిఐటియు అండదండలతో విజయం సాధించామని అంగన్వాడీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పి.పద్మ, ఎన్.నాగమణి, కె.సుజాత, శ్రీలక్ష్మి, కస్తూరి, షాజహాన్, లింగమ్మ సిఐటియు నాయకులు బి.వెంకటేశ్వరరావు, ప్రజా సంఘాల నాయకులు ఎస్.నాగేశ్వరరెడ్డి, మేకల నాగేంద్రప్రసాద్, కె.వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో వేడుకలు

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని లింగాల గ గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా లోకేష్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిల్లకల్లు వైరా రహదారిపై లింగాల బస్టాండ్ సెంటర్లో శివాలయం ఎదురుగా ఎన్టీఆర్ విగ్రహం వద్ద నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగ కేకు కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రాధాకష్ణమూర్తి తొండపు జగన్ మోహన్ రావు, పాల్గొన్నారు.

మోడల్ పరీక్ష పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి - కంచికచర్ల : ఈ నెల 29న ప్రజ్ఞా వికాసం పేరుతో పదో తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోపి.నాయక్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళవారం ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ నాయకులు మోడల్ పరీక్ష వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా గోపినాయక్ మాట్లాడుతూ ఈ పరీక్ష ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షకు సంబంధించి రిజిస్ట్రేషన్ ఫీజు రూ.25 చెల్లించాలన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుండి 3.30 గంటల వరకు పరీక్షా సమయమని విద్యార్థులు గమనించాలని తెలిపారు. విద్యార్థుల్లో పరీక్ష అంటే ఉండే భయాన్ని పోగొట్టేందుకు ఈ మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. 100 మార్కులకు ఈ పరీక్ష ఉంటుందని తెలుగు, ఇంగ్లీషు మీడియంలలో ఉంటుందని తెలిపారు. సబ్జెక్ట్స్ వారీగా లెక్కలు 20, ఎన్ఎస్ – 10 పిఎస్ – 10, ఇంగ్లీషు –20, తెలుగు –10 , హిందీ 10, సోషల్ –20 మార్కులకు పేపరు తయారు చేస్తున్నామని అన్నారు. ఈ పరీక్ష 1మార్కు ప్రశ్నాపద్ధతిలో ప్రశ్నలు, జంబ్లింగ్ పద్ధతిలో ఒఎంఆర్ షీట్ జవాబు పత్రం ఉంటుందని తెలిపారు. 8790865130 నెంబర్‌కు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కంచికచర్ల మండల కార్యదర్శి జాహిదా, నాయకులు ప్రేమ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

పోటీ పరీక్షల పుస్తకాలు పంపిణీ

విజయవాడ : గవర్నర్‌పేటలోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అభ్యర్థులకు అందజేశారు. బ్యాంక్, గ్రూప్స్, సివిల్స్, రైల్వే వంటి వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులకు ఉమ్మడి కష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్, కార్యదర్శి అందజేశారు. ముఖ్య అతిథిగా చైర్‌పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ, కార్యదర్శి ఎంవిడిటి నగేష్ హాజరయ్యారు. రీడర్స్ ఆన్ డిమాండ్ కింద విద్యార్థులు, పాఠకులు తమకు అవసరమైన పుస్తకాలను గ్రంథాలయంలో గల రీడర్స్ ఆన్ డిమాండ్ రిజిష్టర్‌లో నమోదు చేసిన పుస్తకాలను కొనుగోలు చేసి పాఠకులకు విద్యార్థులకు అందజేశారు. పూర్ణమ్మ మాట్లాడుతూ విద్యార్థులు, పాఠకులూ గ్రంథాలయంలో గల పుస్తకాలను సద్వినియోగ పరుచుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాక్షించారు. కార్యదర్శి మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను రిజిష్టర్‌లో స్పష్టంగా నమోదు చేసిన వెంటనే ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రంథాలయ అధికారిణి, సిబ్బంది పాల్గొన్నారు.



పుస్తకాలందజేస్తున్న గ్రంథాలయ చైర్‌పర్సన్, కార్యదర్శి

నారా లోకేష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - భవానీపురం : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు పశ్చిమ నియోజకవర్గం 41, 42 డివిజన్లకు చెందిన సీనియర్ నాయకులు పత్తి నాగేశ్వరరావు, ముదిగొండ శివశివాజీ ముదిరాజ్, పెద్ది సతీష్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి భవానీపురం శివాలయం సెంటర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి సీనియర్ నాయకులు, ఎన్టీఆర్ జిల్లా పార్లమెంటు నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని), యువ నాయకులు కాంద్రేగుల రవీంద్ర ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కేశినేని చిన్ని మాట్లాడుతూ యువగళం పేరుతో ఐదు కోట్ల ఆంధ్రుల హదయాలను గెలుచుకున్న యువ నాయకుడు నారాలోకేష్ అన్నారు. రాబోయే రోజుల్లో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ సారధ్యంలో వారి ఆదేశాల మేరకు ఉమ్మడిగా తెలుగుదేశం పార్టీ జనసేన ఈ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. టిడిపి పార్టీ నాయకులు కరీముల్లా, రెహమాన్, పిట్టల సాంబశివరావు, దాసరి రవి, బొల్లు అనుదీప్, వల్లభనేని లక్ష్మీ ప్రసన్న, సుధాకర్, జనసేన 42వ డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష తదితరులు పాల్గొన్నారు. 50వ డివిజన్ అధ్యక్షులు కొప్పుల గంగాధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాళ్ళ ఈశ్వర్, కమిటీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్,పేద పిల్లలకు పుస్తకాలు పంపిణీ జరిగింది. ఇంకా పలు ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో బేగ్ పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కాచవరం అమ్మా- నాన్న వద్ధాశ్రమంలో కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి, మిఠాయిలు పంచి అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. **జగ్గయ్యపేట:** పట్టణంలో సత్యనారాయణపురం కంచేటి గీతారాణి, పితాని శ్రీనాథ్, యువకుల అధ్వర్యంలో శ్రీరాం రాజగోపాల్ నివాసంలో భారీగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ పాల్గొని కేక్ కటింగ్ చేసి నారా లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. **(ప్ర.వి)**



42వ డివిజన్లో మాట్లాడుతున్న కేశినేని చిన్ని

'కేశినేని నానితోనే మా పయనం'

ప్రజాశక్తి - నందిగామ : విజయవాడ ఎంపి కేశినేని నానితోనే మా పయనమని విజయవాడ పార్లమెంట్ మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షులు షేక్ కరిముల్లా, పార్లమెంటు లీగల్ సెల్ కార్యదర్శి న్యాయవాది ఎక్కిరాల హనుమంతరావు పేర్కొన్నారు. మంగళవారం నందిగామ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ టిడిపి సభ్యత్వానికి, తమ పదవులకు 12న రాజీనామా లేఖను టిడిపి అధిష్టానానికి పంపించినట్లు తెలిపారు. ఇది తెలియని రాజకీయ అజ్ఞానులు, సోషల్ మీడియా ద్వారా సోమవారం అర్ధరాత్రి తమపై కథనం పోస్టులు పెట్టడం సబబు కాదన్నారు.

టిడిపి కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ : మహానాడులో చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ మేనిఫెస్టోని నియోజకవర్గ పార్టీ ఇంచార్జి తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు బాబు షూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో ఉత్సాహంతో ముందుకు నడుస్తూ తిరుగుతూ టిడిపి వరాల జల్లుగా కురిపించిన సూపర్ సిక్స్ పథకాలను టిడిపి శ్రేణులు మంగళవారం నందిగామ 11వ వార్డ్‌లో వివరించారు. బాండ్లను బిఎల్‌ఎ ద్వారా ప్రతి గడపగడపకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ఏచూరి రాము, పట్టణ ప్రధాన కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శాఖమూరి వంశి స్వర్ణలత, పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ కత్తురాజుల శ్రీనివాస చారి, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ పంగా సతీష్, బూత్ కన్వీనర్ వడ్డెల్లి అంజిబాబు, సీనియర్ నాయకులు శాఖమూరి వంశీధర్, తదితరులు పాల్గొన్నారు.



యువతకు నేతాజీ ఆదర్శప్రాయుడు

ప్రజాశక్తి - భవానీపురం : బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన భరతమాత వీరపుత్రుడు, ఆజాద్ హిందుఫౌజ్ దళపతి నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి సందర్భంగా భవానీపురం పాత పోలీస్‌స్టేషన్ ప్రాంతంలో 42వ డివిజన్ జనసేనపార్టీ అధ్యక్షురాలు తిరుపతి అనూష ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.



కరపత్రం అందజేస్తున్న ఎంఎల్‌ఎ వెలంపల్లి

సమస్యల పరిష్కారానికి కృషి:వెలంపల్లి

ప్రజాశక్తి - అజిత్ సింగ్‌నగర్ : స్థానిక సమస్యలపై దృష్టి సారిస్తామని ఎంఎల్‌ఎ వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. 64వ డివిజన్‌లో ఎంఎల్‌సి రుహల్లా, స్థానిక కార్పొరేటర్ తిరుపతమ్మ, నాయకులతో కలిసి ఆయన 'గడపగడపకూ మన ప్రభుత్వం' నిర్వహించారు. వెలంపల్లి మాట్లాడుతూ తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యా తక్షణమే పరిష్కరిస్తున్నామన్నారు. చంద్రబాబు నాయుడు పరిపాలనలో 64 డివిజన్‌ను పూర్తిగా విస్మరించారన్నారు. అమరావతి పేరుతో రాష్ట్ర ప్రజలను చంద్రబాబు మభ్య పెట్టారన్నారు సిఎం జగన్ ప్రభుత్వంలో కోట్ల రూపాయలు వెచ్చించి కృష్ణలంక రిటర్నింగ్ వాల్ ఆర్‌ఒబి బ్రిడ్జిలు అభివృద్ధి చేశారన్నారు. ఎమ్మెల్సీ రుహుల్ల మాట్లాడుతూ మైనార్టీల అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు కబారేస్తాన్ అభివద్ధికి రూ.50 లక్షలు, రూ.20 లక్షలతో షాదీఖానా ప్రహరీ నిర్మించామన్నారు. అనంతరం డిప్యూటీ మేయర్ శైలజ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న సర్పంచ్ సాత్విక

అవినీతిపై కోర్టుకు వెళ్తా : సర్పంచ్

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల ఎంపిడిఒ కె.శిల్ప అవినీతిపై సాక్ష్యాధారాలతో సహా జిల్లా ఉన్నతాధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోకపోవడంతో తాను హైకోర్టును ఆశ్రయించనున్నట్లు పేరకలపాడు గ్రామ సర్పంచ్ మన్నె సాత్విక స్పష్టం చేశారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ సాత్విక మాట్లాడుతూ 2022వ సంవత్సరంలో హర్‌ఘర్ తిరంగా కార్యక్రమం కింద పేరకలపాడులో చేపట్టిన పనులకు తాను తన సొంత నిధులు రూ.1,11,550లు ఖర్చుపెట్టినట్లు తెలిపారు. కలెక్టర్‌కు అర్జీ పెట్టుకోగా మండల పరిషత్తు నిధుల నుండి ఇవ్వవలసిందిగా సూచించినప్పటికీ తనకు డబ్బులు చెల్లించకుండా కాలయాపన చేశారన్నారు. ఈ విషయంపై సమాచారం కోసం కమిషనర్‌ను కోరగా ఎంపిడిఒ చెల్లించినట్టుగా నకిలీ బిల్లులు పెట్టి, క్లెయిమ్ చేశారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అవినీతి అధికారిపై శాఖాపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని జిల్లా ఉన్నతాధికారులకు సాత్విక విజ్ఞప్తి చేశారు.

సుభాష్ చంద్రబోస్‌కు నివాళులు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ రైతుపేటలో జనసేన కార్యాలయంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నందిగామ జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్ళపల్లి రమాదేవి నివాళులు అర్పించారు. జనసైనికులు, వీర మహిళలు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

తెరుచుకున్న అంగన్‌వాడీ కేంద్రాలు

పలుచోట్ల విజయోత్సవ సంబరాలు

ప్రజాశక్తి-గుడివాడ రూరల్: ఐక్యమత్యేమే బలమని అంగన్‌వాడీలు చాటి చెప్పారని సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి పేర్కొన్నారు. ఐసిడిఎస్ కార్యాలయం ఎదురుగా అంగన్‌వాడిలు చేపట్టిన సమ్మెను మంగళవారం విరమించి విధుల్లోకి చేరుతున్నట్లు ఉన్నతాధికారులకు నోటీసులు అందజేశారు. ప్రభుత్వం అంగన్‌వాడీలకు సానుకూలంగా స్పందించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు సిపిఎం కార్యదర్శి బివి శ్రీనివాస్, టౌన్ కార్యదర్శి టి.లక్ష్మణరావు, ఐద్వా నాయకురాలు రజని, యూనియన్ అధ్యక్షురాలు యెండూరి గీత, కార్యదర్శి తూమేటి వాణి, తదితరులు పాల్గొన్నారు. **కంకిపాడు:** కంకిపాడులో అంగన్‌వాడీలను ఉద్దేశించి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు తాడంకి నరేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నళిని కుమారి, ఎం రేవతి, రమాదేవి, సిహెచ్ విజయలక్ష్మి, ఎం కనకరత్నం, కాళిమ్మ, విజయలక్ష్మి పాల్గొన్నారు. **బంటుమిల్లి :** బంటుమిల్లి లక్ష్మీపురం సెంటర్లో బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు బంటుమిల్లి మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు మాట్లాడుతూ అంగన్వాడి పోరాటం స్ఫూర్తిదాయకమైనదన్నారు. రానున్న ప్రభుత్వాలు అంగన్వాడీల జోలికి రావాలంటే ఆలోచిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, కొమ్మలపాటి రవి, బాజీ, లంకదాసు అజయ్ ఘోష్, గోపి, లక్ష్మి, విటలేశ్వరి, శ్రీదేవి, కమల తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ:** అంగన్‌వాడీలు ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. జనసేన మండల అధ్యక్షులు గుడివాడ శేషుబాబు అంగన్వాడీ కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నిర్మల, జ్యోతి, ఏ నాగమణి, గాదె సుశీల, కే పాములమ్మ, కాశీ, హంస, కె విజయ, రాణి, ఎం సుధారాణి తదితరులు పాల్గొన్నారు. **మొవ్వ:** సోమవారం రాత్రి సిడిపిఓ కార్యాలయం సిబ్బందితో సందడిగా మారింది. మంగళవారం నుంచి విధుల్లోకి హాజరు కావాలని ప్రభుత్వం ఆదేశించడంతో గత 40 రోజులకు పైగా సమ్మె చేస్తున్న సిబ్బంది జాయినింగ్ పత్రాలను సిడిపిఓ పి.భానుమతికి అందించడానికి వెళ్లారు. మొవ్వ ఐసిడి ప్రాజెక్టు పరిధిలోని 185 కేంద్రాలలో సమ్మె చేస్తున్న సిబ్బంది హాజరయ్యారు. గత నెల 12వ తేదీ నుంచి నిరవధిక సమ్మెలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది మంగళవారం నుంచి విధులకు హాజరైనారు. స్టాక్ రిజిష్టర్లను, నిలవ ఉన్న నిత్యావసరాల స్టాక్, బియ్యం తదితరాలను స్వాధీనం చేసుకున్నారు.


బంటుమిల్లిలో...


కంకిపాడులో...


గుడివాడలో...

ఏడో వార్డులో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-గుడివాడ: టిడిపి ఇన్‌ఛార్జి వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో మంగళవారం 7వ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని జనసేన పార్టీల నేతలతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, పట్టణా, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, నాయకులు తేనెల ఏడుకొండలు, పెద్ది రమణ, ఓలేటి రమేష్ పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే ప్రధాన ధ్యేయం : కొల్లు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: ప్రజా సంక్షేమం నియోజకవర్గ అభివద్దే ప్రధాన ద్యేయమని మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో మెంబర్ కొల్లు రవీంద్ర పేర్కొన్నారు .మంగళవారం మచిలీపట్నం నియోజకవర్గం తాళ్లపాలెం పంచాయతీ రాయపల్లి, గంటావారి పాలెం, ఉసాల పాలెం, జొన్నవారి పాలెం, మునసాబు గారు తాళ్లపాలేం,ఉసాల పద్దాల వారి పాలెం,పల్లె తాళ్లపాలెం, గ్రామలలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ గ్రామదర్శిని కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామాలలో ఇంటింటిని సందర్శిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే తెలుగుదేశం,జనసేన ఉమ్మడి ప్రభుత్వంలో ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు కదులుతున్న రవీంద్ర తెలిపారు. రాయపల్లి గ్రామంలో వచ్చే తెలుగుదేశం ప్రభుత్వంలో ఇంటింటికి మంచినీటి కొళాయి అందిస్తామని, శ్మశానానికి వెళ్లే డొంక రోడ్డు నిర్మాణం చేపడతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుంచె నాని, లంకే నారాయణ ప్రసాద్, గోపు సత్యనారాయణ, లంకే శేషగిరి, కొనకళ్ల నాగరాజు, వంకా బుజ్జి, జొన్నల బాబురావ , పేపేటి రంగారావు, అడ్డలా రామాంజనేయులు, చెక్క సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేతాజీకి ఘన నివాళి


అవనిగడ్డ...


హనుమాన్‌జంక్షన్


కోడూరు

ప్రజాశక్తి-గుడివాడ : భవిష్యత్తు తరాలకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ గొప్పతనాన్ని తెలిసేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సామాజీకవేత్త డాక్టర్ మాచర్ల రామకృష్ణ అన్నారు. మంగళవారం జాతీయ నేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఆర్‌కె వారియర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కాకర్ల వీధిలోని చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కె వారియర్స్ నాగసాయి, శివ,చరణ్, తదితరులు పాల్గొన్నారు. టిడిపి ఇన్‌చార్జి వెనిగండ్ల రాము అధ్వర్యంలో చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, నాయకులు అల్లాడ శ్రీనివాసరావు, గడ్డం ప్రకాష్ దాస్, మానం రమేష్ పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు**: స్థానిక మంచినీటి చెరువు సెంటర్లోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అలాగే సంత రోడ్లోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో ఆయన చిత్రపటానికి ప్రిన్సిపల్ సింగంశెట్టి ఆదినారాయణ పూలమాలవేసి ఆయన ఘనతను గూర్చి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో చాపరాల రాజా, ఆటో యూనియన్ అధ్యక్షులు జి కోటేశ్వరరావు, నాగూర్, జోషి, డేవిడ్, రాజ్ కుమార్, నాగార్జున ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. **కోడూరు:** కోడూరు విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో విగ్రహాన్ని ఏర్పాటు చేసిన మల్లంపాటి వంశీయుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. ఎస్సై రాజేంద్రప్రసాద్, ఎంఈఓ లు రాందాసు, శ్రీనివాసరావు, డిప్యూటీ తాసిల్దార్ పద్మప్రియ, ఈవోపీఆర్డి నాగ రేవతి, ఆర్ ఐ సుభాషిని, ఏవో పాండురంగారావు, వెన్న ప్రసాద్ పాల్గొన్నారు. మల్లంపాటి వంశీయులు మల్లంపాటి సుదర్శన్, మల్లంపాటి సత్యనారాయణ (బుజ్జి)ల పర్యవేక్షణలో జయంతి వేడుకలు స్థానిక లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు పాల్గొని నేతాజీకి నివాళులర్పించారు. ప్రిన్సిపల్ ఊరివి అనిల్ కుమార్ పర్యవేక్షించారు. **గన్నవరం:** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని వాకర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు బాబురావు అన్నారు. గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు విక్టర్‌బాబు తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ:** వైసీపీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, నియోజకవర్గం అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ బాష, గార్లపాటి గోపి, అన్నపురెడ్డి పరమాత్మ తదితరులు పాల్గొన్నారు. గాంధీ క్షేత్రంలో టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రాం, జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, బండే కనకదుర్గ మాజీ ఎంపీపీ మోర్ల జయలక్ష్మి పాల్గొన్నారు. **హనుమాన్ జంక్షన్:** జననం తప్ప మరణం లేని ఏకైక మహానాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని మానవత సేవా సంస్థ రాష్ట్ర చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు అన్నారు. మానవతా కార్యాలయంలో నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మానవత అధ్యక్షులు కూరేళ్ల సుభాచారి, సెక్రటరీ కళ్లేపల్లి నారాయణరావు, జిల్లా ట్రెజరర్ వడ్డి రాజేశ్వరరావు, డైరెక్టర్ గంటా సత్యనారాయణ, వేగిరెడ్డి సూర్యనారాయణ, జన్యావుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంస్కరణల వల్లే నేరుగా లబ్ధిదారులకే సంక్షేమ ఫలాలు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్: వైసిపి ప్రభుత్వ పరిపాలనలో తీసుకొచ్చిన సంస్కరణల వలన ప్రజలకు నేరుగా ఫలాలు అందుతున్నాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. మంగళవారం విశ్వవిద్యాలయంలోని అల్లూరి సీతారామరాజు ఆడిటోరియంలో ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి అంశంపై విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా వక్తలు మాట్లాడారు. ముఖ్యమంత్రి బటన్ నొక్కడం ద్వారా దాలారుల, మధ్యవర్తుల ప్రమేయం లేకుండానే లబ్దిదారుల అకౌంట్ లో డబ్బు జమ అవుతుంది అన్నారు. వ్యవసాయ రంగం లో తీసుకొచ్చిన మార్పులు పై ఐ ఐ ఎం లక్నో, ఆచార్యులు సూర్య భూషణ్ దాస్ మాట్లాడుతూ వ్యవసాయ రంగం ద్వారా ఎక్కువ మంది ఉపాధి పొందడానికి ప్రభుత్వం అనేక రకాల ప్రోత్సాహకాలను అందిస్తోందని చెప్పారు. రైతు భరోసా లాంటి కార్యక్రమం ఇందుకు చక్కటి ఉదాహరణ అన్నారు. మహిళా సాధికారత పై వాశవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డా బి కీర్తి మాట్లాడుతూ మహిళలు తాము ద్వితీయ శ్రేణి పౌరులుగా ఆలోచించే విధానానికి స్వస్తి పలకాలని సూచించారు. వారిలో ప్రశ్నించే ధైర్యం రావాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి, రిజిస్ట్రార్ డా పి వీర బ్రహ్మాచారి, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య సుందర కష్ణా, ఆచార్యులు డా ఎన్ ఉషా, సహాయ ఆచార్యులు డా రామ శేకర్ రెడ్డి, పలువురు సహాయ ఆచార్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జ్ఞానమణి

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-అవనిగడ్డ: జాతీయ వాటర్స్ డే కార్యక్రమాన్ని పురస్కరించుకొని అవనిగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, పాటలు, నాటకం పోటీలు నిర్వహించారు. తాసిల్దార్ ఎల్‌విఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆరవ తరగతి నుండి డిగ్రీ వరకు చదువుతున్న విద్యార్థులకు ఈ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 అన్నపురెడ్డి పిచ్చయ్య, ఎలక్షన్ ఆపరేటర్ ఈఆర్వో పార్వతి పాల్గొన్నారు.



సుధాకర్‌కు అభినందన

ప్రజాశక్తి-అవనిగడ్డ: న్యాయవాది సామాజిక ఉద్యమకారుడు కర్ర సుధాకర్‌కు టిడిపిలో సముచిత స్థానం లభించిందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ప్రశంసించారు. టిడిపి రాష్ట్ర ఎస్‌సి సెల్ అధికార ప్రతినిధిగా నియమితులైన కర్ర సుధాకర్‌ను బుద్ధ ప్రసాద్ మంగళవారం అభినందించారు. గాంధీ క్షేత్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ సూటిగా మాట్లాడేతత్వం ఉన్న సుధాకర్ పార్టీ పట్ల ఎంతో నిబద్ధతతో ఉన్నారన్నారు సామాజిక అంశాలపై స్పందించే న్యాయవాది సుధాకర్ విశాల దక్పథంతో పనిచేస్తున్నారన్నారు. ఆయన సేవలు పార్టీకి ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా సుధాకర్‌ను దుశ్శాలువాలో, పూలదండలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, అధ్యక్షులు యాసం చిట్టిబాబు, గంటసాల కన్నయ్య, మాజీ జడ్పిటిసి కొల్లూరి వెంకటేశ్వరరావు, దిరిశం బాలకోటయ్య, కంచర్ల ఆనంద్, మొఘల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్: సామాజికావసరాలతో పాటు పేదలకు అత్యవసర సేవలందించేందుకు రాణా వెల్ఫేర్ సొసైటీ సిద్ధంగా ఉంటుందని అధ్యక్షుడు సుంకర సాంబశివ రాయల్ తెలిపారు. బాపులపాడు మండలం కానుమోలు గ్రామానికి చెందిన రాణా వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు సుంకర రాంబాబు అనారోగ్యానికి గురైన వ్యక్తి నరసింహారావుకు వైద్యఖర్చుల నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సాయాన్నీ అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



ప్రభుత్వానికి అండగా నిలుస్తాం

రాష్ట్ర ఎడిబుల్ ఆయిల్ వ్యాపారస్తులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాష్ట్రంలోని వంటనూనెల వ్యాపారస్తులందరూ జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వానికి అండగా నిలబడాలని ఆంధ్రప్రదేశ్ ఎడిబుల్ ఆయిల్స్ ట్రేడ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సన్నపురెడ్డి పెంచులెడ్డి కోరారు. విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీలో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఆయిల్ వ్యాపారస్తులకు విజిలెన్ యాక్ట్ ఉన్నప్పుడు రోజుకొక వ్యాపారస్తుడిని అరెస్టు చేస్తూ దుకాణంలో ఉన్న సరుకు మొత్తాన్ని సీజ్ చేసే చట్టం ఉండేదన్నారు. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆ చట్టం నుండి యావత్ వ్యాపారస్తులను విముక్తి చేశారని తెలిపారు. అదేవిధంగా తిరిగి కేంద్ర ప్రభుత్వం వంటనూనె లూజ్ అమ్మకూడదని ప్యాకింగ్ మాత్రమే అమ్మాలని చట్టాన్ని తెచ్చినప్పుడు వై. ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు మన రాష్ట్రంలో ఆ చట్టాన్ని అమలు చేయకుండా నిలుపుదల చేశారని వివరించారు. తిరిగి 2023లో ఇదే లూజ్ ఆయిల్ ప్యాకింగ్ చట్టం కేంద్రం అమలు చేయమంటే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి యావత్ వ్యాపారస్తులను దష్టిలో పెట్టుకుని ఆ చట్టాన్ని నిలుపుదల చేశారన్నారు. ఈ నేపథ్యంలో అన్ని విధాల వ్యాపారస్తులకు అండగా నిలబడిన వై.ఎస్ జగన్మోహన్ రెడ్డిగారికి ఆయిల్ వ్యాపారస్తులు అండగా నిలబడి ఆయనకు సహకరించాలని కోరారు.

26న లౌకిక కవనం : పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రిపబ్లిక్ డే సందర్భంగా భారత రాజ్యాంగం - లైకిక విలువలు అనే అంశంపై కవి గాయక సమ్మేళనం జరుగుతుందని లౌకిక కవనం కవి గాయక సమ్మేళనం సమన్వయ కమిటీ నిర్వాహకులు వొర ప్రసాద్ తెలిపారు.



నగరంలోని బాలోత్సవ్ భవన్‌లో మంగళవారం ఉదయం కవి గాయక సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈసందర్భంగా వొర ప్రసాద్ మాట్లాడుతూ శుక్రవారం రిపబ్లిక్ డే సందర్భంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కవి గాయక సమ్మేళనం నగరంలోని ఎంబి విజ్ఞాన కేంద్రం నందు జరుగుతుందన్నారు. ఉదయం ప్రారంభ సభకు ముఖ్య అతిధిగా ఎల్.ఎ. ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఛార్జి స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎ.ఎం.డి. ఇంతియాజ్ ముఖ్య అతిధిగా పాల్గొంటారని, గౌరవ అతిధిగా గన్నవరం ఇన్‌ఛార్జి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఐ.వి.రావు పాల్గొంటారని తెలిపారు. ఈకవిగాయక సమ్మేళనంలో 100కు పైగా కవులు, గాయకులు, రచయితలు పాల్గొంటారన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు నాలుగు షెషన్లుగా జరిగే కవి సమ్మేళనాన్ని సరికొండ నరసింహరాజు, శిఖా ఆకాష్, అనిల్ డ్యాని, తంగిరాల సోని, డాక్టర్ రావెళ్ల శ్రీనివాసరావు, వైష్ణవి శ్రీ, అమూల్య చందు పలువరు కవులు పాల్గొంటారని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కథా రచయిత వేంపల్లి షరీఫ్, కామ్రేడ్ జి.ఆర్.కె. అండ్ పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షులు గోళ్ల నారాయణరావు, జాషువా సాంస్కృతిక సమితి బాధ్యులు గుండు నారాయణ. ఎక్స్‌రే సాహిత్య సేవా సంస్థ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఆంజనేయరాజు పాల్గొన్నారు.

26న ఉచిత నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ఈనెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఒన్‌టౌన్ బిఆర్‌ఫి రోడ్డులోని అయాన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పటల్ నందు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనన్నట్లు ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ బషీర్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య శిబిరం 26వ తేదీ శుక్రవారం ఉదయం 6 గంటల నుండి మద్యాహ్నం 2 గంటల వరకు జరుగుతుందన్నారు. కంటికి సంబంధించిన అన్ని సమస్యలపై ప్రముఖ నైత్ర వైద్యుల సమక్షంలో చికిత్సను అందిస్తారన్నారు. ప్రాథమికంగా దృష్టి లోపాలు ఉన్న వారిని పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందచేస్తారన్నారు. కంటికి సంబంధించిన ఎటువంటి చికిత్స అయినా అవసరమైతే తగ్గింపుపై చికిత్సను అందిస్తారన్నారు. కంటి సమస్యలు ఉన్న వారు ఈఉచిత వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు.

శతాధిక కవి సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ : నేటి యువతలో దేశభక్తిని, తెలుగుభాషపై ఆసక్తిని, పర్యావరణంపై అవగాహన కలిగించేందుకు పుణ్యభూమి నాదేశం నమో నమామి' శతాధిక కవి సమ్మేళనం నిర్వహస్తున్నట్టు మల్లెతీగ సాహిత్యసేవా సంస్థ అధ్యక్షుడు కలిమిశ్రీ తెలిపారు. భారత కోకిల సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకుని ఫిబ్రవరి 11న మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ.. నవభారత నిర్మాణ సంఘం.. గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్... స్టేట్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలో ఈ శతాధిక కవి సమ్మేళనం నిర్వహించనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గోడ పత్రికను సీనియర్ జర్నలిస్టులు చొప్పా రాఘవేంద్రశేఖర్, కుర్రా సురేష్ బాబుతో కలిసి మంగళవారం బందరురోడ్డు- అంబేద్కర్ స్మృతివనంలో కలిమిశ్రీ ఆవిష్కరించారు.



నేడు పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-విజయవాడ : ఎన్‌టీఆర్ జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో జిల్లా కోఆర్డినేటర్, ప్రాజెక్టు అసిస్టెంట్, బ్లాక్ కోఆర్డినేటర్ పోస్టుల భర్తీకి ఈ నెల 24వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా స్త్రీ, శిశుసంక్షేమం, సాధికారత అధికారిణి జి.ఉమాదేవి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా కోఆర్డినేటర్, ప్రాజెక్టు అసిస్టెంట్, బ్లాక్ కోఆర్డినేటర్ పోస్టుల భర్తీకి గతేడాది అక్టోబర్ 24న దరఖాస్తులు కోరుతూ ప్రకటన ఇచ్చామని, అర్హులైన అభ్యర్థులకు ఇంటర్వ్యూ లేఖలు పంపామని తెలిపారు. ఇంటర్వ్యూ లేఖలు అందుకున్న అభ్యర్థులు బుధవారం ఉదయం 10 గంటలకు డీఆర్‌వో కార్యాలయం, కలెక్టరేట్, ఎన్‌టీఆర్ జిల్లా, విజయవాడలో ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు.

మధురానగర్ ఆర్‌యుబిని త్వరగా పూర్తి చేయండి : విఎంసి కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : 15 రోజుల్లో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, వెహికల్ డిపో వద్ద ఉన్న కెనాల్బండ్ అత్యంత సుందరంగా తీర్చిదిద్దేందుకు పార్కులో గ్రీనరీ అభివద్ధి చేయాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. మంగళవారం మధురానగర్‌లో నగరపాలక సంస్థ ఆధ్వర్యాన జరుగుతున్న రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం పూర్ణానందనపేట వద్ద ఏలూరు కాలువను, రోడ్లను పరిశీలించారు. ఈ పర్యటనలో కమిషనర్ గారితో పాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీనివాస్ నారాయణమూర్తి పాల్గొన్నారు.



బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచి** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **సంగెపు వెంకటేశ్వర్లు,** తండ్రి: సంగెపు గోపయ్య(లేటు),వయస్సు : 48 సం॥, నివాసం : పెనుగొలను గ్రామం, గంపలగూడెం మండలం, తిరువూరు సబ్ డి, యన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించు కున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 7 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింట్ బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్థి :1:యన్‌టిఆర్ జిల్లా, తిరువూరు సబ్.డి. గంపలగూడెం మండలం, పెనుగొలను గ్రామపంచాయితీ ఇలాకా పెనుగొలను రెవిన్యూ గ్రామంలో ఆర్.ఎస్.నెం.274/3, **దాక్యుమెంట్ నెం.7943/2023,** దాఖలా పైవిధముగా నాకు సంక్రమించి స్వాదీన హక్కు భుక్తములలో యుండి ఈ రోజున మీకు దాఖలు పరిచి మీకు స్వాదీన పరిచిన 142. 4 చ॥గ॥ లకు సరియైన స్థలము **119.046 చ॥మీ॥** గల స్థిరాస్థికి హద్దులు : **తూర్పు** : సంగెపు జమలయ్య రేకుల ఇల్లు, **దక్షిణము** : పంచాయితీ సిసి రోడ్డు, **పడమర** : మాతంగి ప్రభాకరరావు గారి నివాస గృహము, **ఉత్తరం** : సంగెపు తిరుమలబాబు నివాస గృహము.

షెడ్యూలు ఆస్థి : 2 : యన్‌టిఆర్ జిల్లా,తిరువూరు సబ్.డి. గంపలగూడెం మండలం, పెనుగొలను గ్రామపంచాయితీ ఇలాకా పెనుగొలను రెవిన్యూ గ్రామంలో ఆర్.ఎస్.నెం.274/3, **దాక్యుమెంట్ నెం. 7942/2023**డోర్ నెం. 6-45, అసెస్‌మెంట్ నెం.1045, ఆర్‌సిసి డాబా మరియు, రేకుల బాత్‌రూమ్, కరెంట్ సమస్త ఫిక్చర్స్,దాఖలా పైవిధముగా నాకు సంక్రమించిస్వాదీన హక్కు భుక్తములలో యుండి ఈ రోజున మీకు దాఖలు పరిచి మీకు స్వాదీన పరిచిన 193.6చ॥గ॥ గల స్థిరాస్థికి హద్దులు : **తూర్పు** : సంగెపు పాపారావు గారి నివేశ గృహము, **దక్షిణము** : సంగెపు కాటయ్య నివాస గృహము, **పడమర** : సంగెపు ప్రసాదరావు గారి నివాస గృహము, **ఉత్తరం** : రోడ్డు మరియు మా తాలూకూ స్థలము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం, 9848022542

ఫామ్ ఆఫ్ ఆదరైజేషన్ ఒరిజినల్ కాపీ పోయినది

మైలవరం గ్రామ కాపురస్తురాలు అయిన షేక్ బడే మస్తాన్ బి w/o నాగూర్ భాష. నా పేరున రేషన్ షాపుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు మంజూరు చేసిన ఫామ్ ఆఫ్ ఆధరైజేషన్ (ఫామ్-2) కలదు. ఫామ్ ఆఫ్ ఆధరైజేషన్ ఒరిజినల్ కాపీని జిరాక్స్ నిమిత్తం మైలవరం సెంటర్‌కు వెళుతుండగా మార్గమధ్యంలో జారిపోయినది. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ఇట్లు
షేక్ బడే మస్తాన్ బి, w/o నాగూర్ భాష,
డోర్ నెంబర్.6-15/1, మైలవరం పాత మసీదు,
మైలవరం, ఎన్టీఆర్ జిల్లా,
సెల్ నెంబర్..6305927719

ఫామ్ ఆఫ్ ఆదరైజేషన్ ఒరిజినల్ (రేషన్‌షాప్) కాపీ పోయినది

మైలవరం మండలం కొత్తగూడెం గ్రామ కాపురస్తులు అయిన కందుల సాంబశివరావు s/o నాగేశ్వరరావు. నా పేరున రేషన్ షాపుకు సంబంధించి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు మంజూరు చేసిన ఫామ్ ఆఫ్ ఆధరైజేషన్ (ఫామ్-2) కలదు. ఫామ్ ఆఫ్ ఆధరైజేషన్ ఒరిజినల్ కాపీని జిరాక్స్ నిమిత్తం మైలవరం వెళుతుండగా మార్గమధ్యంలో జారిపోయినది. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ఇట్లు
కందుల సాంబశివరావు s/o నాగేశ్వరరావు,
డోర్ నెంబర్.8-58, కొత్తగూడెం,
ఎన్టీఆర్ జిల్లా, సెల్ నెంబర్:9866546761

CHANGE OF NAME

I, YANDAPALLI ALESHA HEMA LATHA (Old Name), Resident of Flat No. 101, Cherry Apartment, Mana Kalyanamandapam Road, Pinnamaneni Teachers Colony, Vijayawada, NTR District, AP-520007. My Name has been changed to **YANDAPALLI ASLESHA HEMA LATHA (New Name),** Here after my name is known as **YANDAPALLI ASLESHA HEMA LATHA.**

IN THE COURT OF THE VI ADDL. JUNIOR CIVIL JUDGE, VIJAYAWADA
OS No. 694/2019

Between :
Jujjavarapu Suseela
and 3 Others .... Plaintiff
And
Jujjavarapu Rajamani (Died).. Defendent

To
Jujjavarapu Raju
S/o Willson (Late), Aged : 32 Years,
R/o D.No. 42-81-17, Block No 22, Plot No. 545
Ajitsingh Nagar, Vijayawada-15........ Defendent

Where as the above named Plaintiff filed suit against the defendents for recovery of the suit scheduled property and same is posted to 13-02-2024 at 10.30 AM for your appearence. You are hereby directed by the Hon'ble Court on the date and time mentioned above. Otherwise the matter will be heard on your Obsence.

"By Order of the Court"

P.Rajendra Kumar, Advocate
VIJAYAWADA, Cont. No. : 833 286 7093

IN THE COURT OF 2ND ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA
E.P.NO.24/23 IN O.S.NO.12/12

Between:
Parvathaneani Pramila Rani ... DHR
V/S
Kanaparthy Dhanalakshmi and 3 others ... JDR

JDR No.2:
Kanaparthy Venkata Ramana, S/o Late Venkateswara Rao, R/o. D.No. 43-118-13, Near Shadhi Kana, New Azitsingh Nagar, Vijayawada, NTR Dist.

JDR No.4:
Royyuru Siva Suresh, S/o. Basava Lingam D.No. 1-3/21-19, Gurukrupa Road, Vidyadharapuram, Vijayawada, NTR Dist.

ఈ నెంబరు గల ఇ.పి. పిటీషన్‌లో జేడీఆర్ 2 మరియు 4 వారలకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ అందుకొనక పోవుటచే సదరు కోర్టు వారు పేపర్ పబ్లికేషన్ ఆర్డర్ జారీ చేసియున్నారు. సదరు జేడీఆర్ 2 మరియు 4 వారలు ది.26-2-2024 తేదీ ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల వారి పరోక్షమున సదరు ఇ.పి. కోర్టు వారు తీర్మానించెదరు.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///

వాయిదా తేది:26-2-2024

ఎన్. శ్రీనివాస్ రెడ్డి, అడ్వకేట్
కర్నూలు

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 93 of 2023

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Railway Road, Kavali, SPSR Nellore District. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Duddela Chinna Chennaiah**
and 4 Others ... Opponents.

Notice

To,
Opp-1. **Duddela Chinna Chennaiah,** S/o **Pullaiah,** Occ: Business., resident at D.No.9-154, Near St. Anns School, Prasadampadu, Vijayawada-521108, Krishna District, Andhra Pradesh.
Opp-2. **Kottala Pavan Kumar,** S/o **Satya Narayana,** Occ: Junior Plant Attendant, N.T.T.P.S., Ibrahimpatnam, Vijayawada,-521456, Krishna District., resident at D.No.1-55, A Colony, Ibrahimpatnam-521456, Krishna District, Andhra Pradesh.
Opp-3. **Dogani Venkata Ramana,** S/o **Gunnaiah,** Occ: Plant Attendant, N.T.T.P.S., Ibrahimpatnam, Vijayawada-521456, Krishna District., resident at D.No.3-40, Near Andhra Bank Road, Ibrahim patnam-521456, Krishna District., Andhra Pradesh.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024ది**కి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 82 of 2023

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Buchireddypalem, SPSR Nellore District. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Baddeti Chayamma**
and 2 Others ... Opponents.

Notice

To,
Opp-1. **Baddeti Chayamma,** W/o **Benarji,** Occ: Business., resident at D.No.43-106/1-56A, Nandamuri Nagar, Andhra Prabha Colony, Ajith Singh Nagar, Vijayawada-520015,Krishna District.
Opp-2. **Baddeti Karthik,** S/o **Benarji,** Occ: Business., resident at D.No.43-106/1-56A, Nandamuri Nagar, Andhra Prabha Colony, Ajith Singh Nagar, Vijayawada-520015,Krishna District.
Opp-3. **Baddeti Benarji,** S/o **Obayya,** Occ: Business., resident at D.No.53-4-54, Sunnapubatti Center, Near Navatha Bose House, Christuraju Puram, Vijayawada-520008, Krishna District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024ది**కి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 53 of 2023

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Buchireddypalem, SPSR Nellore District. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Dugani Venkata Ramana**
and 3 Others ... Opponents.

Notice

To,
Opp-2. **Kala Bala Raju,** S/o **Venkata Ramana,** Occ: SEL GR OPR-DOZER-FMii, Narla Tata Rao Thermal Power Station, Ibrahimpatnam, Vijayawada, Krishna District., resident at 22-10/3, B Colony, Kondapalli, Krishna District-521228, Andhra Pradesh.
Opp-3. **Karra Someswara Rao,** S/o **Babu Rao,** Occ: TR. Junior Plant Attendant, Narla Tata Rao Thermal Power Station, Ibrahimpatnam, Vijayawada, Krishna District., resident at UD/LD-174, A Colony, Ibrahimpatnam, Krishna District-521456, Andhra Pradesh.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024ది**కి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 79 of 2023

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Saraswathi Nagar, Dargamitta, Nellore City. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Kanagala Sreenivasa Prasad**
and 4 Others ... Opponents.

Notice

To,
Opp-5. **Gunturi Kiran Kumari,** D/o **Rama Rao,** Occ: School Assistant (Physics), Educational Department, S.S.P.M.Z.P. High School (Girls), Penuganchiprolu Mandal-521190, Krishna District., resident at D.No. 41-29/5-32, Mallela Thirupathamma Street, rani Gari Thota, Vijayawada-520013, Krishna District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024ది**కి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

మానవతావాది డాక్టర్ జ్యోతి

పలువురు నేతల నివాళి - తల్లి నాగళ్ల రాజేశ్వరమ్మ బాటలో జీవితాంతం పయనం


నివాళులర్పిస్తున్న వడ్డే తదితరులు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

ఐద్వా వ్యవస్థాపకురాలు నాగెళ్ల రాజేశ్వరమ్మ కుమార్తె, సిపిఎం అభిమాని, మానవతావాది డాక్టర్ సిరివరపు జ్యోతికి పలువురు నేతలు, ప్రముఖులు నివాళులర్పించారు. కృష్ణాజిల్లా ఉయ్యూరు మండలం కాటూరులోని స్వగృహంలో తుదిశ్వాస విడిచిన ఆమె...తల్లిదండ్రులు రాజేశ్వరమ్మ, జానకిరామయ్య ఆశయ సాధనకు తన తుదిశ్వాస వరకూ కృషి చేశారు. ఉయ్యూరులో ఏర్పాటు చేసిన విజ్ఞాన కేంద్రం భవన నిర్మాణానికి రూ.30 లక్షలు వితరణగా ఇచ్చారు. పార్టీ ఉద్యమాలకు అండగా నిలిచారు. తల్లి నాగళ్ల రాజేశ్వరమ్మ కమ్యూనిస్టు భావాలను పుణికిపుచ్చుకున్న ఆమె అభ్యుదయవాదిగా, మానవతావాదిగా ఆ ప్రాంత వాసులందరికీ సుపరిచితురాలు. తోటి మానవుల పట్ల కరుణ, దయ చూపేవారు. అనేక సేవా కార్యక్రమాలకు బాసటగా నిలిచారు. వైద్య వృత్తిని ఆమె ఆదాయ వనరుగా కాకుండా సేవగా భావించేవారు.

పలువురు నేతలు, ప్రముఖులు, వైద్యులు నివాళి

జ్యోతి భౌతికకాయాన్ని సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు, మాదల వెంకటేశ్వరరావు, కె.శివనాగేంద్ర, కళ్లం వెంకటేశ్వరరావు, వి.జ్యోతి, ఐద్వా నాయకులు పి.విజయ, సిపిఎం మండల కార్యదర్శి బి.రాజేష్, ప్రముఖ వైద్యులు పెద్ది చంద్రశేఖరరావు, అరుణ కుమారి, పిన్నమనేని చంద్రమోహన్, కస్తూరి, సుధాకర్, వెంకట్, నీరజ, పూర్ణానంద్ తదితరులు ఆమె భౌతిక ఖాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు చేబ్రోలు బసపూర్ణ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నిమ్మాది గోపాల్, సిపిఎం పెనమలూరు, కంకిపాడు, తోట్లవల్లూరు, గన్నవరం మండలాల కార్యదర్శులు యు. త్రిమూర్తులు, తాడంకి నరేష్, శీలం ప్రకాశరావు, మల్లంపల్లి ఆంజనేయులు, ఉయ్యూరు పట్టణ కార్యదర్శి బి రాజేష్, పట్టణ నాయకులు ఎస్కె.ఇస్మాయిల్, బి.కీర్తి, పడాల లక్ష్మణరావు నిమ్మాది నాగమణి, ఎన్.ప్రశాంతి, పామర్రు నాయకులు ఒ.గంగాధర్, ముల్లపూడి విల్సన్, కె.నాగభూషణం, ఐద్వా జిల్లా నాయకురాలు మల్లంపల్లి జయమ్మ, న్యాయవాది ఎ.వెంకటేశ్వరరావు, నాయకులు సిహెచ్.శ్రీహరి, డాక్టర్ జ్యోతి కుటుంబ సభ్యులు తదితరులు ఆమెకు నివాళులర్పించారు. సాయంత్రం ఆమెకు స్వగ్రామం కాటూరులో సిపిఎం, ఐద్వా నేతలు, కార్యకర్తలు, వైద్యులు, బంధుమిత్రుల కన్నీటి వీడ్కోలు మధ్య అంత్యక్రియలు జరిగాయి.


నివాళులర్పిస్తున్న నేతలు మధు, మురళీకృష్ణ, స్వరూపరాణి, రఘు, వైఎన్, నాగేంద్రం



జిల్లాస్థాయి చిత్రలేఖన పోటీలు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్: విద్యార్థులలో ఒత్తిడి తొలగించేందుకే పరీక్ష సమయంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు పిఎమ్ శ్రీ కేంద్రియ విద్యాలయ, మచిలీపట్టణం ప్రిన్సిపాల్ మహ్మద్ ఆసిఫ్ హుస్సేన్ పేర్కొన్నారు. పరీక్ష పే చర్చ కార్యక్రమంను పురస్కరించుకొని 9, 10, 11, 12 తరగతుల విద్యార్థులకు జిల్లా స్థాయి చిత్రాలేఖనము పోటీలు మంగళవారం నిర్వహించారు. చిత్రాలేఖన పోటీలలో 10 స్కూల్స్ నుంచి 100 పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో రాయేషా (కేంద్రీయ విద్యాలయ మచిలీపట్నం) ఒకటో స్థానం, జి.మౌనశ్రీ (కేంద్రీయ విద్యాలయ మచిలీపట్నం) రెండో స్థానం, కెవిఎన్ స్వప్న శ్రీ (జవహర్ నవోదయ వేలేరు) మూడో స్థానం, ఎస్. చరిత (కేంద్రీయ విద్యాలయ మచిలీపట్నం) నాల్గో స్థానం, ఎమ్. లోహిత (పద్మావతి జూనియర్ కాలేజ్) 5వ స్థానం పొందారు. న్యాయ నిర్నేతలు గా ఆర్ట్ టీచర్లు బి వి ఎస్ రమేష్ (తాళ్లపాలెం హైస్కూల్) సంజయ్ కుమార్ (జవహర్ నవోదయ వేలేరు) ఎన్.రవితేజ (వైస్ ఉడ్స్ వానపాముల) వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పీజీటీ లు జె సత్యనారాయణ, రెమ్యా, హేమంత్ కుమార్, హెచ్ ఎం గ్లోరీ స్వరూప రాణి, ఆర్ట్ టీచర్ శ్రీ రెహన్ సైఫీ, టీజీటీలు డి. వెంకటాచార్యులు, గగన్ దీప్ సింగ్,యశ్వర్ధన్, పిఆర్టి ప్రజ్ఞమిత సాహో తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు సాయం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్: రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రులై చికిత్స పొందుతున్న రెండు కుటుంబాల వారికి వైద్యఖర్చుల నిమిత్తం గన్నవరం టీడీపీ ఇన్చార్జి యార్లగడ్డ వెంకట్రావు ఆర్థికసాయం అందజేశారు. బాపులపాడు మండలం ఆరుగొలను గ్రామానికి చెందిన కొంగల మోజెస్ దంపతులు, తోట రాము ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాల పాలై ఇంటి వద్ద నుండి చికిత్స పొందుతున్నారు. పేద కుటుంబాలైన వారికి వైద్య ఖర్చులకు ఒక్కొక్క కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయాన్ని యార్లగడ్డ వెంకట్రావు మంజూరు చేశారు. క్షతగాత్రులను టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బేతా శేషుకుమార్, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు తుమ్మల బ్రహ్మాజీ తదితరులు మంగళవారం పరామర్శించి ఆర్థిక సాయాన్ని ఆందజేశారు.





ఎఫ్ఎ-3 పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి-మొవ్వ: ఈ నెల 30వ తేదీ వరకు వరకు జరిగే ఎఫ్ఎ (ఫార్మేట్ అసెస్మెంట్)-3 పరీక్షలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. మొవ్వ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఒకటి నుంచి 10వ తరగతి వరకు 5490 మంది పరీక్షలు కు హాజరవుతారని ఎంఈఓ-1 ఎన్ శివశంకరరావు, ఎంఈఓ-2 కే శ్రీ లక్ష్మీ తెలిపారు. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు 25వ తారీకు వరకు, ఆరు నుంచి పదవ తరగతి వరకు 30 వ తారీకు వరకు పరీక్షలు జరుగుతాయని వివరించారు.

సెర్ఫ్ ఉద్యోగులు సమ్మె నోటీసు అందజేత

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని,పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జె ఏ సి పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న సెర్ఫ్ ఉద్యోగులు మంగళవారం నుండి సమ్మెలోకి వెళుతున్నట్లు సెర్ఫ్ ఉద్యోగులు సంఘ జిల్లా నాయకత్వం ప్రకటించారు. సమ్మె కు సంబంధించిన నోటీస్ మంగళవారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పిఎస్ఆర్ ప్రసాద్కు అందించారు. ఉద్యోగుల ప్రధాన డిమాండ్ లైన పే స్కేల్ మరియు రెగ్యులరైజేషన్ పై గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం దష్టికి తీసుకు వస్తున్నప్పటికీ పరిష్కారం కాలేదన్నారు. మా ప్రధాన సమస్యలు పరిష్కరించాలని లేదంటే 22 తేదీ తర్వాత ఎప్పుడైనా సమ్మె లోకి వెళతామని ఈ నెల 8 న ప్రభుత్వం దష్టి కి తీసుకెళ్లడం జరిగిందన్నారు. కానీ తమ న్యాయమైన డిమాండ్స్ పై ప్రభుత్వం ఇచ్చిన సమాధానం సంతప్తిగా లేనందున సమ్మెలోకి వెళుతున్నట్లు సంఘ నాయకులు తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా గత 23 సంవత్సరాలుగా పనిచేస్తు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయుచున్న నవరత్నాలులో భాగంగా వై ఎస్ ఆర్ ఆసరా. వై ఎస్ ఆర్ చేయూత, నాడు నేడు, సున్నా వడ్డీ, జగనన్న తోడు, జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణము, పేదలకు సుస్థిర జీవనోపాదులు పెంపుదల వంటి సంక్షేమ పథకాలు అమలులో తామంతా ముఖ్య పాత్రను పోషిస్తున్నామని, తమ న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమ్మె నోటీస్ ఇచ్చిన వారిలో కన్వీనర్ సిహెచ్ తిరుపతయ్య. ప్రధాన కార్యదర్శి సిహెచ్ వి వి బాపనయ్య, కార్యదర్శి ఎస్ కిషోర్ బాబు, మరియు దాస్, మల్లేశ్వరి ఉన్నారు.



వీఆర్ఓ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గన్నవరం: కృష్ణాజిల్లా కలెక్టరు చేతుల మీదుగా కృష్ణాజిల్లా వీఆర్వోస్ అసోసియేషన్ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం జరిగిందని వీఆర్వో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె.అర్జునరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మండల, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



'ఆరోగ్య సురక్ష సేవలను సద్వినియోగం చేసుకోవాలి'

ప్రజాశక్తి-కోడూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి సభ్యులు యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ కోరారు. మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండల పరిధిలోని సాలెంపాలెం గ్రామ సచివాలయం వద్ద మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్ శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ వేలాది రూపాయలు విలువచేసే వైద్య టెస్టును రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తుందని,కాబట్టి ప్రతి ఒక్కరు కూడా జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోడూరు పిఎసిఎస్ చైర్మన్ పరిసే మాధవరావు, సచివాలయాల కన్వీనర్ కడవకొల్లు శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు బడే హేమగంగాధర్రావు, అర్జున్రావు పాల్గొన్నారు.

గన్నవరం: గన్నవరం మండలం చినవుటపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో సర్పంచ్ గోగులముడి విజయలక్ష్మితో కలిసి గన్నవరం జెడ్పిటిసి సభ్యురాలు ఎలిజబెత్ రాణి రెండో విడత వైద్య సేవల కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అనేక పథకాలు అమలు చేస్తునే పేదలుకు కీలకమైన ఆరోగ్యం విషయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు సురక్ష ఆరోగ్యపదకం ద్వారా డాక్టర్లను గ్రామాలకు పంపించి దేశంలో ఎక్కడ లేని విధంగా ఇంటివద్దే రోగికి అన్ని రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్ విజయలక్ష్మి శిబిరాన్ని ప్రారంభించగా ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ జిల్లా నాయుకులు గోగులమూడి దుర్గారావు, డా వి నాగజ్యోతి, డా పి వంశీ క్రిష్ణ రాజు, డా ఎస్ కే కరిముల్లా మెడికల్ ఆపిసర్, యన్ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

గూడూరు: గూడూరు గ్రామ సచివాలయం 1 పరిధిలో చిన్న హైస్కూల్ ఆవరణలో మంగళవారం రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పెడన నియోజకవర్గ సమన్వయకర్త ఉప్పాల రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా సభకు వచ్చిన ప్రజలకు ఆరోగ్య సురక్ష గురించి తెలియపరచి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల పరిషత్ అధ్యక్షులు సంగా మధుసూదనరావు, జెడ్పీటీసీ వేములసురేష్ రంగబాబు, సర్పంచ్ లింగం సులోచనారాణి, విజయకుమార్,గొరిపర్తి రవికుమార్, కెడిసీసి బ్యాంక్ డైరెక్టర్ మోటేపల్లి రత్నారావు, మండల పార్టీ అధ్యక్షులు పర్ణం పెదబాబు, వైస్ ఎంపిపి నేతల కుటుంబరావు పాల్గొన్నారు.


గుడ్లవల్లేరు: మండలంలోని చంద్రాల గ్రామ సచివాలయంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కంటి పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికి కళ్లజోళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపాల్ నాయక్, పంచాయతీ కార్యదర్శి వి.ఎలిషారావు తదితరులు పాల్గొన్నారు. **ఉంగుటూరు:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు వరం లాంటిదని డాక్టర్ కె ప్రసన్న రాణి అన్నారు. మంగళవారం వెల్దిపాడు సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష సందర్భంగా వెల్దిపాడు గ్రామ సర్పంచ్ లాం నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడారు. ప్రత్యేక వైద్యులు డాక్టర్ సి రిషిత, రియాజ్ రోగులకు చికిత్స చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శేషగిరిరావు, వలీ, సాల్మన్ రాజు, దయామణి పాల్గొన్నారు.


గన్నవరం


ఉంగుటూరు

సర్వర్ సక్రమంగా పనిచేసేలా చూడాలి

ప్రజాశక్తి కోడూరు: కోడూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో కులగణన సర్వే కార్యక్రమం గత రెండు రోజులుగా రాత్రిపూట నిర్వహిస్తున్నారు. పగలు సర్వర్ పని చేయడం లేదని గ్రామ వాలంటీర్లు, రెవెన్యూ సిబ్బంది రాత్రిపూట గ్రామాలలో ఇళ్లకు వెళ్లి తమ విధులను నిర్వహించాల్సి వస్తుంది. అర్ధరాత్రి మధ్యల దరువు ఏంటి అని కొంతమంది వ్యక్తులు వచ్చిన వారిపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నట్లు పలువురు వాలంటీర్లు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దీనిపైన చర్యలు తీసుకుని పగటిపూట సర్వరు సక్రమంగా పనిచేసేలా చూడాలని వాలంటీర్ల కుటుంబ సభ్యులు కోరుతున్నారు.


రాత్రి పూట సర్వే చేస్తున్న వాలంటీర్లు



కేక్ కట్ చేస్తున్న ఎంఎస్ బేగ్, తదితరులు

పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు నగరంలోని 34 డివిజన్‌లో మంగళవారం ఘనంగా జరిగాయి. టిడిపి డివిజన్ నేతలు నిర్వహించిన ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎంఎస్ బేగ్ పాల్గొని కేక్ కట్ చేసి, ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. నేటి యువతకి నారా లోకేష్ రోల్ మోడల్ అని ఎంఎస్ బేగ్ అన్నారు. టిఎన్‌టియుసి ఉపాధ్యక్షులు సయ్యద్ నూరుద్దీన్, షేక్ అహ్మద్, మరియన్న దాస్, వీరబాబు, దుర్గారావు, లక్ష్మయ్య, దీన, రాజేశ్వరి, కిళ్ళి కొట్టు శ్రీనన్న, టిడిపి వాణిజ్య విభాగం కార్యనిర్వాక కార్యదర్శి దాసరి దేవేంద్ర సాయి తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

షర్మిల రాకతో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం:బొర్రా

ప్రజాశక్తి - నందిగామ : వైఎస్ షర్మిల రాకతో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం వచ్చిందని ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొర్రా కిరణ్ పేర్కొన్నారు. మంగళవారం నందిగామ కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల బొర్రా కిరణ్ మాట్లాడుతూ వైఎస్ షర్మిల రాకతో కాంగ్రెస్‌లో నూతన ఉత్తేజం నింపుకుందన్నారు. ఎంఎల్‌ఎ, ఎం పి అభ్యర్థులకు పోటీ చేసే వారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం చేయటానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని సూచించారు. 26న ఉదయం విజయవాడలో పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా విస్తత స్థాయి సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రేపాల మోహనరావు, పాలేటి సతీష్, కర్నాటి అప్పారావు, పోతురాజు, గోపునరేంద్ర, మందా వజ్రయ్య, మహిళా నాయకులు వేల్పుల విజయ, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - నందిగామ : ఎస్‌టి సామాజిక వర్గానికి సంబంధించిన సత్తేటి గంగాభవానీని కులం పేరుతో దూషించడం, శారీరక దాడి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా ఎపి స్టేట్ ఎస్‌టి కమిషన్ అధికారికి తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ అధ్యక్షులు జైభీమ్ శ్రీనివాస్ మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జైభీమ్ మాట్లాడుతూ కీసర గ్రామంలో గంగాభవాని కేసు విషయంలో ఎవరైతే చట్టాన్ని చేతిలో తీసుకొని, ఆమెపై శారీరక దాడి, కులం పేరుతో దూషణ చేశారో వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గంగాభవానిపై దాడి జరిగిన వెంటనే కంచికచర్ల పోలీసులు స్పందిస్తూ ఎస్సీ, ఎస్టి ఎట్రాసి సెక్షన్ 3 కింద ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేశారని తెలిపారు. ఆయన వెంట తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ ప్రధాన కార్యదర్శి జల్ది అనిల్ కుమార్ న్యాయవాది వినయ్ కుమార్ కూడా పాల్గొన్నారు.



అధికారికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఇది అంగన్వాడీల విజయం : బాబూరావు

ప్రజాశక్తి - అజిత్ సింగ్ నగర్ : అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ 42 రోజులుగా తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అనేక విధాలుగా పోరాటం చేసి విజయం సాధించారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీలను మంగళవారం ఆయన అభినందించారు. అనంతరం మాట్లాడుతూ యూనియన్లకు ప్రభుత్వానికి ఆమోదయోగ్యమైన అమౌంట్‌ని పెంచుతామని రాతపూర్వకంగా ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. వేతనాల పెంపుపై చర్చల్లో తీసుకున్న నిర్ణయాన్ని మినిట్స్‌లో నమోదు చేస్తామని, ఉద్యోగాల విరమణ సమయంలో ఇచ్చే ప్రయోజనాన్ని అంగన్వాడీ వర్కర్స్‌కు వేతనాలు పెంచాలని నిర్ణయించినట్లు చెప్పారు. జీతాలు జులై నెలలో పెంచుతామని త్వరలోనే జీవో ఇచ్చేందుకు అంగీకరించినట్లు వివరించారు. సర్వీస్‌లో ఉ ండి మృతిచెందిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని, అంగన్వాడీలపై పెట్టిన కేసులు ఎత్తివేస్తామని ఉద్యోగ విరమణ వయసు 60 నుంచి 62 ఏళ్లకు పెంచినట్లు చెప్పారు. అంగన్వాడీలకు సిపిఎం, సిఐటియు ప్రజా సంఘాలు అండగా నిలుస్తాయని హామీఇచ్చారు. ఈ కార్యక్రమం రాజీవ్ నగర్, కండ్రిక శాంతినగర్ సింగ్ నగర్ మధుర నగర్ తదితర సెంటర్లలో ఈ కార్యక్రమ నిర్వహించి అంగన్వాడీ యూనియన్ నాయకులకు పూలదండలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పౌర సంఘాల కార్యవర్గ సభ్యులు కార్యదర్శి బి.రమణరావు, సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు దుర్గారావు, ఐద్వా రాష్ట్ర కమిటీ కార్యదర్శి శ్రీదేవి జిల్లా కార్యదర్శి ఝాన్సీ సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్‌సి.హెచ్.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీలను అభినందిస్తున్న సిహెచ్.బాబూరావు

1 నుండి రంగుల మహోత్సవం

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : ఫిబ్రవరి 1వ తేదీ నుంచి జరగనున్న తిరుపతమ్మ రంగుల మహోత్సవానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు పరివార దేవతామూర్తులను జగ్గయ్యపేటకు ఎద్దుల బండ్లపై తరలించేందుకు మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో లాటరీ పద్ధతిలో రైతుల పేర్లను ఎంపిక చేశారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే రంగుల మహోత్సవాలను గ్రామంలోని రైతుల ఎడ్ల బండ్లు ద్వారా తరలించడం ఆనవాయితీగా వస్తోంది. మొత్తం 1,070 మంది రైతులు పేర్లు నమోదు చేసుకోగా ఎస్ఐ దుర్గా ప్రసాద్, డిప్యూటీ, తహశీల్దార్ భాస్కరరావు, ఆలయ అధికారులు, పాలక మండలి చైర్మన్ శ్రీనివాస్, ధర్మకర్తల ఆధ్వర్యంలో చిన్నారులతో లాటరీ ద్వారా 11మంది రైతుల పేర్లను ఎంపిక చేశారు. తిరుపతమ్మను బరిగేల పెద్దవెంకయ్య, గోపయ్య స్వామిని కొత్తగుండ్ల అజేయ్, ఉన్న ఊరు అంకమ్మను, గుంజి రాజేశ్వరి, వినుకొండ అంకమ్మను రామిశెట్టి నాగేశ్వరరావు, తిరుపతమ్మ అమ్మవారు (ఉత్సవ మూర్తులు) బొగ్గుల రమేష్, గోపయ్య స్వామి (ఉత్సవ మూర్తులు) తీగల శ్రీదేవి, చంద్రమ్మ అమ్మ వారు గుంజి. వెంకట కష్ణ., మల్లయ్య స్వామి. డేరంగుల.నాగలక్ష్మి., .పెద్దమ్మ అమ్మ వారు (పెద్దపులి) గుగులోతు గోపి నాయక్, మద్ది రావమ్మ అమ్మ వారు, చవట వెంకట పుష్పవతి, గుర్రపు వాహనం చిట్టిమళ్ల అనూష. లాటరీ పద్ధతిలో ఎంపికయ్యారు. ఈ 11 మంది రైతులు ఎడ్ల బండ్లు ద్వారా శ్రీ తిరుపతమ్మ అమ్మవారు పరివార దేవతామూర్తులు జగ్గయ్యపేటకు తరలి వెళ్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు సిబ్బంది, రెవెన్యూ, పోలీస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



డ్రా తీస్తున్న పోలీసులు

గ్రంథాలయానికి గ్రూప్ -2 పుస్తకాలు వితరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : భారతసమాజం అనే స్టడీ మెటీరియల్‌ను గ్రేడ్-1 గ్రంథాలయంలో మంగళవారం 50 మంది గ్రూప్-2 అభ్యర్థులకు యుటిఎఫ్ ప్రతినిధులు అందజేశారు. ఈ మేరకు గ్రంథాలయ అధికారి ఆఏటి ప్రభకు అందజేశారు. కష్ణా - గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ఈ మెటీరియల్‌ను తయారు చేసినట్లు ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు ఎం.కష్ణయ్య తెలిపారు. కృష్ణయ్య మాట్లాడుతూ ఈ స్టడీ మెటీరియల్ కె.ఎస్.లక్ష్మణరావు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కెవిఆర్ అండ్ జయలక్ష్మి ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకుల కోసం స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదలకు కూడా లక్ష్మణరావు విశేషంగా కృషి చేస్తున్నారని, దీనిపై త్వరలో సానుకూల నిర్ణయం రానున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జె.సుధానంద్, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.పల్లవి, జి.ముక్తేశ్వరరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు అల్లిక.నరసింహారావు, గ్రంథాలయ అధికారిణి శ్రీమతి ఆలేటి ప్రభ, తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాలు అందజేసిన దృశ్యం

షాబుఖారీ దర్గా ఉరుసు మహోత్సవం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని హజరత్ సయ్యద్ షాబుఖారి బాబాను టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు, కేశినేని ఫౌండేషన్ అధినేత శివనాథ్ (చిన్ని), పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగుల్ మీరా, జంపాల సీతారామయ్య, టిడిపి కౌన్సిలర్లు స్థానిక పార్టీ నేతలతో కలిసి దర్శించుకున్నారు. 427వ ఉరుసు మహోత్సవాల్లో భాగంగా ఆస్థాన పీఠాధిపతి అల్తాఫ్ బాబా సాదరంగా ఆహ్వానించి ఇస్లాం సాంప్రదాయం ప్రకారం సత్కరించారు. అనంతరం దర్గాలో చాదర్‌లు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, మళ్లీ నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం బాగుండాలని బాబాను కోరుకున్నట్లు తెలిపారు. 427 సంవత్సరాల చరిత్ర కలిగిన షాబుఖారి బాబా ఆశీస్సులు కోసం తరలి వస్తున్న లక్షలాది మంది భక్తులకు అన్నదానం చేయడం అభినందనీయమని తెలియజేశారు.



దర్గాలో దేవినేని ఉమా, తదితరులు

నేడు డయల్ యువర్ ఆర్‌టిసి డిఎం

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం డిపో పరిధిలో బుధవారం డయల్ యువర్ డి.ఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఇబ్రహీం పట్నం డిపో మేనేజర్ ఏ సుబ్రహ్మణ్యం ఒక పకటనలో తెలిపారు. ఇబ్రహీంపట్నం డిపో పరిధిలో ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఉదయం 11.00 నుండి 12.00గంటల మధ్య తమ సలహాలు సూచనలు 9959225457 ఫోన్ నెంబ ర్‌కు చేసి తెలియజేయవలసిందిగా కోరారు.

రేపు ఉచిత మెగా వైద్య శిబిరం

విజయవాడ : ఈనెల 25న విజయవాడ ప్రసాదంపాడు వద్ద గల ప్రముఖ ఎన్‌జిఒ సంస్థ ఫస్ట్ మెస్సీయ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఉచితవైద్య శిబిరం నిర్వహించనున్నట్లు కార్య నిర్వాహకులు పాస్టర్ సజ్జా ప్రసాదరావు తెలిపారు. కామినేని హాస్పిటల్స్, ప్రముఖ వైద్య బృందం సహకారంతో ఈ శిబిరం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉంటుందన్నారు. ఈ శిబిరంలో ఉచితంగా గుండె, ఊపిరితిత్తులు, దంత, కీళ్ళవ్యాధులు, గైనకాలజీ, అన్ని రకముల సాధారణ వ్యాధులను, బి.పి, శు గర్, పరీక్షించనున్నట్లు తెలిపారు. అవసరమైన మందులు ఉచితంగా అందజేయనున్నట్లు చెప్పారు. ఈ వైద్యశిబిరం ఎస్.ఇ.ఆర్ సెంటర్, ప్రసాదంపాడులో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వివరాలకు 9948193855, 9440037247 నెంబరుకు సంప్రదించొచ్చని పేర్కొన్నారు.

కోటక్ సెక్యూరిటీ సంస్థ వినూత్న పథకాలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కోటక్ సెక్యూరిటీస్ తన ఖాతాదారుల కోసం, వ్యాపార అవసరాలను తీర్చేందుకు వినూత్న ప్లాన్‌ను రూపొందించినట్లు కోటక్ సెక్యూరిటీస్ బిజినెస్ హెడ్ ఆశిష్ నందా తెలిపారు. ఎం.జి.రోడ్డులోని కోటక్ సెక్యూరిటీస్ సంస్థ ప్రదాన కార్యాలయం నందు మంగళవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వారి అవసరాలను గుర్తించి ట్రేడ్ ఫ్రీ ప్లాన్, ట్రేడ్ ఫ్రీ యూత్ ప్లాన్, ట్రేడ్ ఫ్రీ ప్రొ ప్లాన్‌తో సహా అనేక రకాల ప్లాన్‌లను అందిస్తుందని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ట్రేడ్ ఫ్రీ ప్లాన్ అన్ని ఇంట్రాడే ట్రేడ్‌లలో జీరో బ్రోకరేజ్ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ట్రేడ్ ఫ్రీ యూత్ ప్లాన్ 30 ఏళ్లలోపు వారికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ప్రతి ప్లాన్‌కు మార్జిన్ ట్రేడింగ్ ఫెసిలిటీ (ఎంటిఎఫ్) సౌకర్యం అందిస్తున్నామని వివరాలకు కోటక్ సెక్యూరిటీస్ కార్యాలయం నందు సంప్రదించవచ్చని తెలిపారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - వత్సవాయి : మంగోల్లులో మంగళవారం లయన్స్ క్లబ్ (జగ్గయ్యపేట) ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వందమందికి పైగా కంటిచూపు తగ్గిన వారు శుక్లాలు వచ్చినవారు పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో కొంతమందిని ఆపరేషన్ నిమిత్తం గన్నవరం పిన్నమనేని సిద్ధార్థ ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో లైన్స్‌క్లబ్ సభ్యులు ధర్మ, కంటి వైద్య నిపుణులు పాల్గొన్నారు.